# పతాకం న్యూస్

APTEL/25/A2082

PATHAKAM NEWS TELEGU DAILY | తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 240 | విశాఖపట్నం | 31-5-2026 ఆదివారం | చీఫ్ ఎడిటర్ : ఎల్. కృష్ణరావు | పేజీలు: 8 | వెల: రూ.5/-

Volume : 01 | Issue : 240 | VISAKHAPATNAM | 31-5-2026 SUNDAY | CHIEF EDITOR: L.KRISHNA RAO | Pages:8 | Rate: Rs.5/-

Visakhapatnam, Srikakulam, Allurisitarama, Rajamahendravaram, Vijayawada, Tirupati, Anathapuram









5లో

## శరవేగంగా గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల మ్యూజియం పనులు



5లో

## టీవీ చానళ్లకు ఎదురుదెబ్బ...
### గంటకు 12 నిమిషాల యాడ్స్ మాత్రమే!



6లో


## యువతలోనూ అధికమవుతున్న పెద్ద పేగు క్యాన్సర్..!



# విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టుకు త్వరలో అనుమతి?

**విశాఖపట్నం, పతాకం న్యూస్:** విశాఖపట్నం మెట్రో రైలు ప్రాజెక్టుకు త్వరలో అనుమతి దక్కే అవకాశం కనిపిస్తోంది. డబుల్ డెక్కర్ మెట్రో కారిడార్‌ను 13 కిలోమీటర్లకు కుదిస్తూ సర్వే సంస్థ కేంద్రానికి పలు ప్రతిపాదనలను సూచించింది. గతంలో దీన్ని 20 కిలోమీటర్ల మేర నిర్మించాలని ప్రతిపాదించగా తాజాగా గాజువాక నుంచి హనుమంతువాక వరకు ఈ కారిడార్ సరిపోతుందని కేంద్రానికి సూచించడం గమనార్హం. ఈ మెట్రో రైలు ప్రాజెక్టుకు అనుబంధంగా నగరానికి సమగ్ర రవాణా ప్రణాళిక రూపకల్పనపై అధికారుల కసరత్తు జరుగుతోంది. 2055 నాటికి విశాఖ పరిధిలో జనాభా పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని పలు రకాలైన రవాణా సౌకర్యాలను ఏ విధంగా పెంపొందించాలనే దానిపై వ్యూహాత్మక ప్రణాళికలను సిద్ధం చేస్తుండటం విశేషం. నాణ్యమైన ప్రజా రవాణా వ్యవస్థ ఏర్పాటు చేయడం అంటే ప్రజలు ప్రజా రవాణాపై ఆసక్తిని కనబరిచి, వ్యక్తిగత వాహనాల వినియోగం తగ్గించేలా చేయడం ఇందులో ప్రధానమైనది. అందుకుగాను ప్రజారవాణా కారిడార్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం ఈ ప్రాజెక్టులో ఎంతో కీలక పాత్రను పోషించనుంది. పాదచారులకు ప్రత్యేక మార్గాల ఏర్పాటు చేయడం, సైక్లిస్టులకు ప్రత్యేక మార్గాలను అభివృద్ధి చేయడం. ఈ మార్గాల్లో మరే వాహనాలు వెళ్లవు. ముఖ్యమైన ప్రాంతాలకు ఇవి అనుసంధానంగా ఉంటాయి. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా వాహనాలు సులభంగా రాకపోకలను సాగించేలా ఏర్పాట్లు చేయాలి. ఇందుకోసం రింగురోడ్లు, కొత్త అనుసంధాన రోడ్లు, పైవంతెనలు, అండర్‌పాస్‌లను నిర్మించాలి. పార్కింగ్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి. వీధుల్లో వాహనాలు నిలపడం నిషేధించాలి. వీధుల్లో బహుళ అవసరాల పార్కింగ్ స్థలాలను అభివృద్ధి చేయాలి. (తరువాయి 2వ పేజీలో)

### మహానాడు విజయవంతంపై
# చంద్రబాబు హర్షం



**అమరావతి, పతాకం న్యూస్:** హైబ్రిడ్ విధానంలో నిర్వహించిన మహానాడు విజయంపై టీడీపీ జనరల్ సెక్రటరీలు, జోనల్ ఇన్‌చార్జ్‌లు, ముఖ్య నేతలతో ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి నిర్వహించిన ఈ సమావేశంలో మహానాడు కార్యక్రమం నిర్వహణ, పార్టీ భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. తొలిసారిగా హైబ్రిడ్ విధానంలో నిర్వహించిన మహానాడు ఘనవిజయం సాధించిందని పేర్కొన్నారు. మహానాడును సమర్థవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించిన పార్టీ నేతలు (తరువాయి 2వ పేజీలో)

# ఆర్టీసీని ప్రైవేటీకరించం
### మంత్రి రాంప్రసాద్ రెడ్డి



**అమరావతి, పతాకం న్యూస్:** ఆంధ్రప్రదేశ్‌లో ఏపీఎస్ఆర్టీసీ ప్రైవేటీకరణ కాబోతోందంటూ గత కొద్దిరోజులుగా ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. ప్రైవేటీకరణ వార్తల నేపథ్యంలో ఆర్టీసీ కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎంప్లాయీస్ యూనియన్ నిరసనలు చేపట్టింది. ఈ నిరసనల్లో వైసీపీ కూడా పాల్గొంది. మరోవైపు, ఈ ప్రచారంపై రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి స్పష్టమైన క్లారిటీ ఇచ్చారు. ఆర్టీసీని ప్రైవేటీకరించే ఆలోచన ప్రభుత్వానికి ఎంతమాత్రం లేదని మంత్రి స్పష్టం చేశారు. ఏపీఎస్ఆర్టీసీ ఆర్థికంగా నిలకడగా ఉందని, సంస్థకు రూ. 30 వేల కోట్ల ఆస్తులు ఉన్నాయని తెలిపారు. అంతేకాకుండా, ఆర్టీసీ ప్రయాణ ఛార్జీలను పెంచే ఉద్దేశం కూడా లేదని ప్రయాణికులకు తీపి కబురు చెప్పారు.

# విశాఖ జిల్లాలో రెచ్చిపోతున్న గ్యాస్ ఏజెన్సీలు..

## పట్టించుకోని సేల్స్ అధికారులు

### భయంకరమైన నిజాలు అన్ని ఆధారాలతో... మీ పతాకం న్యూస్‌లో

**(విశాఖపట్నం, పతాకం న్యూస్)**

1)హెచ్‌పీసీఎల్ నుండి బయలుదేరిన వెహికల్ గ్యాస్ గొడౌన్‌కి వెళ్ళాలా? లేదా?

2) ప్రతి లారీకి ట్రాకింగ్ అంటే జిపిఆర్ఎస్ సిస్టం ఉండాలి.. మరి దీనిని అధికారులు పాటిస్తున్నారా? పాటిస్తే ఎందుకు నడిరొడ్డు మీద సిలిండర్‌లు అమ్ముతున్న ఎందుకు పట్టించుకోవడం లేదు.

3) గ్యాస్ గొడౌన్‌కి వెళ్ళిన తరువాత లారీ అన్‌లోడ్ చేసి వేయింగ్ చేశాక అక్కడి నుంచి ఆటోలో నుండి కస్టమర్‌కి డెలివరీ చేయాలి? చేస్తున్నారా? ఎంతమంది పాటిస్తున్నారు!

4) ఈ విధంగా గ్యాస్ లారీలు గొడౌన్‌కి వెళ్లకుండా దారి మళ్లించి జననివాసాలు మధ్య రోడ్డు మీద పెట్టడం వల్ల గ్యాస్ ఆటోలు బాడుగ మరియు డీజిల్ ఖర్చు నిమత్తం నెలకి 1.60 లక్ష అరవై వేలు ఆదా చేస్తున్నారు. దీని లెక్కన సంవత్సరానికి రూ.15లక్షలు వరుకు ప్రతి గ్యాస్ డిస్ట్రిబ్యూటర్‌కి ఒక లారిమీద మిగులుతున్నాయి....!!

ఈ విషయాన్ని దాచిపెట్టి ప్రజలు సౌకర్యార్థం నిమిత్తం ఈ పని చేస్తున్నామని చెప్పి అధికారులను



నమ్మబలుకుతున్నారు.. దీనికి అధికారులు నిజమే అని చెప్పి కాసులకు కక్కుర్తి పడి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు ఇది నిజం కాదా!!!

5) గ్యాస్ గొడౌన్ దగ్గర వెయిట్ మిషన్ 330 సిలిండర్లకు గాను 35 సిలిండర్లకి వెయింగ్ చేయవలసిన వాళ్ళు చేస్తున్నారా? అది ఎంత వరకు నిజం..ఎప్పుడైనా అధికారులు వెళ్లి చూశారా?

ఎస్‌క్యూసి రిజిస్టర్లు SQC 10% ఎవరైనా పాటిస్తున్నారా? పాటించాలి కదా ఎందుకు చేయట్లేదు .

గొడౌన్ నుండి అన్‌లోడ్ చేయకపోవటం డీజిల్, చార్జెస్ కక్కుర్తిపడి నెలకి రెండు లారీ నుంచి 3 లక్షల ఇరవై వేల రూపాయలు మిగులుతుంది, అంటే సంవత్సరానికి రూ. 35 లక్షలు మిగులుతుంది కాబట్టే ఒకపక్క ప్రభుత్వాన్ని, ప్రజల్ని పిచ్చోళ్ళలాగా చేస్తున్నారు అది నిజం కాదా? ఈ యాజమాన్యాలు చేస్తున్న నిర్వాహకం ఒకటి కాదు,, అవసరమనుకుంటే మాకు లాస్ వచ్చింది. మాకు మిగలటం లేదు అన్ని నమ్మబలికి ధర్నాలు చేయటం, ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించటం.. ఏజెన్సీలు అన్నీ ఒక దగ్గర కూర్చోవటము ఇలా మొదలుపెట్టి ఒకపక్క ప్రభుత్వాన్ని.. మరో పక్క ప్రజలను మోసం చేస్తూనే ఉంటారు.

ప్రతినెలా గొడౌన్ దగ్గర నుండి ఆటోలకు అయ్యే ఖర్చు ఒక లక్ష అరవై వేలు అవుతుంది... అన్ని వసతులు ప్రభుత్వం నుండి మరియు కంపెనీల నుండి తీసుకొని కూడా ఇలా అప్పనంగా మిగులుతున్న డబ్బులు కోసం మనల్ని పిచ్చోళ్ళు చేస్తూ వ్యవస్థను పక్కదారీ పట్టిస్తున్నారు. ఇది నిజం కాదా? అన్ని నిజాలే..


(రెండో భాగం తరువాయి సంచికలో)




## బరితెగించిన.. విశాఖ గ్యాస్ ఏజెన్సీ

- జన నివాసాల మధ్య గ్యాస్ పంపిణీ
- లారీ.. లారీలతో గ్యాస్ గొడౌన్‌గా మార్చేసిన కైలాసపురం రోడ్డు
- పౌరసరఫరాలశాఖ అధికారులు ఎక్కడ ఉన్నారు?
- హెచ్‌పీసీఎల్ సేల్స్ ఆఫీసర్ ఎక్కడ నిద్ర పోతున్నారు ?
- ఒకవేళ పొరపాటున గ్యాస్ సిలిండర్ పేలితే ఎవరు బాధ్యులు ?
- సామాన్యులు పొరులు చనిపోతే డబ్బులు ఇస్తామని చెప్పే ఈ రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు ముందుగా తేరుకోవా?
- కాసులకు కక్కుర్తి పడి లంచాలకి మంచాలు ఎక్కుతున్న అధికారులు !!!
- నిబంధనలను గాలికి వదిలేసిన విశాఖ గ్యాస్ ఏజెన్సీ
- ఎవరైనా చనిపోతే బాధ్యులెవరో?
- నిజాలు నిగ్గుతేల్చాలంటున్న ఆర్టీఐ కార్యకర్తలు
- ప్రభుత్వాలు ఇప్పటికైనా పట్టించుకోని గ్యాస్ ఏజెన్సీ పై చర్యలు తీసుకొని.. మూయించండి

## పతాకం న్యూస్‌లో వచ్చిన విశాఖ గ్యాస్ ఏజెన్సీ కథనంపై స్పందించి అన్ని గ్యాస్ ఏజెన్సీలకు వార్నింగ్ ఇచ్చిన పౌర సరఫరా శాఖ అధికారులు



Rc No 102/2026/SA2 dated 27-5-2026

Collector (CS) Visakhapatnam

CIRCULAR

Sub: - Civil Supplies – Illegal storage and transportation of domestic and commercial LPG Cylinders at unauthorized place – Action taken on receipt of YouTube video clipping – Inspection conducted –Cylinders and vehicles taken into custody – Report submitted – issue of circular instructions to all L.P.Gas dealers in the district for strict compliance action-Reg.

Ref: - 1) YouTube video clipping dated:25.05.2026
2) Instruction of the Commissioner of Civil Supplies issued in Ref.No. FCS02- E/14/2026-PP-dated:31.03.2026.

***

Instructions were issued from time to time to all the L.P.Gas dealer's functioning in the district that positioning of Domestic/Commercial L.P. Cylinders either full or empty at unapproved location is a matter of serious concern, as LP Gas is highly flammable commodity and improper storage poses substantial risk to public life and property. Inspite of issue of repeated instructions it has come to notice of the licensing authority that some of the L.P.Gas dealers are positioning L.P.Gas cylinders at the roadside or at any open place without following the prescribed safety measures.

All the L.P.Gs dealers in the district are hereby informed that they have been issued with Form B license under APPP(L&R)s order 1980 for conducting business in L.P.Gasduly complying to the provisions laid in. As per condition 2(b) of the license issued Petroleum products in which the aforesaid business is to be carried on shall not be stored at any place other than any of the godown or place mentioned in the license issued.

As per the said condition laid in, theL.P.Gas dealers are to store the full/empty L.P.Gas cylinders at godown mentioned in the license and if they are found to be storing at any other place than the godown mentioned in the license, it is clear violation to the conditions of the license issued.

The Commissioner of Civil Supplies A.P. Vijayawada has been repeatedly instructing to take action against the L.P.Gas dealerby booking a 6 A case and seizing the cylinders, if they are found to be storing full or empty at a place other than authorized.

In view of the above as a last chance all the L.P.Gas dealers in the district are hereby informed that the full/empty cylinders to be stored at the authorized godown only, and if they are found storing cylinders at roadside and unauthorized places serious action will be taken against such L.P.Gas dealer under the provisions of APPP(L&R)s order 1980 and LPG(RS&D) order 2000.

The instructions now issued to be complied with strictly by all the L.P.Gas dealers in the district and if they fail to do so action will be taken against them as indicate above.

Collector (CS)
Visakhapatnam.

To
All L.P.Gas dealers in the district.(through concerned Assistant Supply Officers for service and return of served copy)
The Assistant Supply Officer Circle I, II and III for information and necessary action, (The circular instructions may be communicated to the field staff working under their jurisdiction and see that the instructions now issued are scrupulously complied with.)
Copy to the sales Officer HPCL/BPCL/IOCL for strict compliance

పతాకం న్యూస్
APTEL/25/A2082
PATHAKAM NEWS TELEGU DAILY
తెలుగు దినపత్రిక

# సంపాదకీయం

## మహిళ సాధికారత!

ణాది రాష్ట్రాల జనాభా పెరుగుదల రేటు గణనీయంగా తగ్గిన కారణంగా... నియోజక వర్గాల పునర్విభజన జరిగితే, నష్టపోతాం కనుక జనాభాను పెంచాల్సి ఉందని...అందుకు మహిళలు ఎక్కువ మంది పిల్లలను కనాలని మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సెలవిచ్చారు. ఈ మధ్య ఉత్తరాంధ్రలో అభివృద్ధి పనులను ప్రారంభించే సందర్భంలోనూ జనాభా పెంచాల్సిన అవసరాన్ని చెప్పారు. ముగ్గురు అంతకన్నా ఎక్కువ మంది పిల్లలను కనే మహిళలకు, పిల్లలకు ప్రోత్సాహకాలను కూడా ప్రకటించారు. మూడవ సంతానానికి రూ.30 వేలు, నాల్గవ సంతానానికి రూ.40 వేలు నగదు సహాయం చేస్తామని, ఆర్థికాభివృద్ధి బాగుంటే మరింత ఎక్కువ ఇవ్వడానికి కూడా సిద్ధమని ప్రకటించారు. ఇక్కడే అనేక ప్రశ్నలు ముందుకు వస్తున్నాయి. 1. రాష్ట్ర అభివృద్ధి అంటే ఎవరి అభివృద్ధి? ఎవరి ప్రయోజనాల కోసం మహిళలను ఎక్కువ మంది పిల్లలను కనమని చెప్తున్నారు? 2. మహిళల వ్యక్తిగత నిర్ణయాధికారంలో జోక్యం ఎంతవరకు సమంజసం? 3. ఈ ప్రోత్సాహకాలు మహిళల హక్కులను హరించవని, వారు నిర్ణయాలు తీసుకునే క్రమంలో కుటుంబ సభ్యుల నుంచి ఒత్తిడి ఉండదని చెప్పగలరా? 4. ప్రోత్సాహకాలు మాత్రమే మహిళలు ఆరోగ్యంగా, గౌరవప్రదమైన జీవితాన్ని గడపడానికి, పిల్లలు సురక్షితమైన వాతావరణంలో పెరగడానికి అవకాశాలు కల్పిస్తాయా? 5. కార్పొరేట్ సంస్థలకు చౌకగా శ్రామికులను సరఫరా చేయడానికి, సనాతన ధర్మంలో భాగంగా మహిళలను ఇంటికి పరిమితం చేసే ఉద్దేశాలు ఏమైనా ఉన్నాయా అనే అనుమానం కూడా కలుగుతోంది. గత 35 ఏళ్ల నుంచి జరుగుతున్న అభివృద్ధిని గమనించినట్లయితే అది దేశంలో, రాష్ట్రంలో అసమానతలను పెంచిందని, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, అభద్రత, హింస, అత్యాచారాలు, అశాంతి పెరిగినట్లుగా అన్ని గణాంకాలు, నివేదికలు తెలియచేస్తున్నాయి. మహిళల విద్య, ఉపాధి, పౌష్టికతకు సంబంధించిన అంశాలలో మన రాష్ట్రం ఇతర దక్షిణాది రాష్ట్రాలతో పోల్చినప్పుడు వెనుకంజలో ఉంది. ఇటువంటి పరిస్థితులలో ఎక్కువ మంది పిల్లల్ని కనండి అని సూచించడం వారిని సాధికారత దిశగా ప్రయాణించడానికి అడ్డుపడి ఇంటికి పరిమితం చేయడమవుతుంది. ఇది ఏవిధమైన సాధికారత? మహిళలు పిల్లల్ని కనే క్రమంలో శారీరక, మానసిక మార్పులు, ఒత్తిళ్లకు లోనుకావాల్సి ఉంటుంది. వాటిని అధిగమించడానికి అవసరమైన వైద్యం ఎక్కువ శాతం మహిళలకు అందుబాటులో లేదు. మరీ ముఖ్యంగా గ్రామీణ, గిరిజన మహిళలకు. ఇవి ఏ ఇన్సూరెన్స్ కంపెనీ కానీ, ప్రభుత్వ పథకాలు గానీ కవర్ చెయ్యవు. ప్రకటించిన ప్రోత్సాహకాలు కూడా వీటిని కవర్ చెయ్యవు. మరి ఇంతగా వారి శారీరక, మానసిక పరిస్థితిని ప్రభావితం చేసే అంశం మీద వారి నిర్ణయాధికారాన్ని అపహరించి ఇతురుల జోక్యం ఎంతవరకు సమంజసం? మనది పితృస్వామ్య వ్యవస్థ. సమాజంలో అనేక మార్పులు వచ్చినప్పటికీ 21 ఏళ్లు నిండినప్పటి నుంచి మహిళల మీద...పెళ్లి చేసుకోమని, పెళ్లి అయితే పిల్లలను కనమని ఒత్తిడి కుటుంబ సభ్యుల నుంచి ఉంటుంది. ఇక ప్రోత్సాహకాలు ఇస్తున్నారంటే ఆ ఒత్తిడి మరింత ఎక్కువగా ఉంటుంది. నగదు బదిలీ రూపంలో ఉన్న ప్రోత్సాహకాల నుంచి మహిళలు, పిల్లలు పొందే ప్రయోజనం నామమాత్రమే. 'అమ్మ ఒడి' డబ్బులు చదువుకు కాకుండా ఇతర ఖర్చులకు ఉపయోగించిన ఉదాహరణలు అనేకం ఉన్నాయి. ఆ మొత్తం భర్తో అత్తమామలో తీసుకుని కుటుంబ ఖర్చుల కోసం ఉపయోగిస్తారు. మహిళ తన కెరీర్‌ని ఎంపిక చేసుకుని, అందులో నిలదొక్కుకుని పైకి ఎదగడం కూడా ఈ వయస్సులోనే జరుగుతుంది. ప్రభుత్వం స్త్రీలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించని కారణంగా కెరీర్-కుటుంబం మధ్య పోటీ ఏర్పడింది. ఇప్పటికే చాలా మంది మహిళలు ఈ రెండింటి మధ్య ఎంపిక చేసుకోలేక, రెండింటిని బ్యాలెన్స్ చేసుకోవడంలో అనేక ఒత్తిళ్లకు గురవుతూ, త్యాగాలు చేస్తూ ముందుకు సాగుతున్నారు. ప్రోత్సాహకాల రూపంలో ఎక్కువ మంది పిల్లలను కనమని ఒత్తిడి పెరిగితే వారు తమ కలలను, కెరీర్‌ని, సంతోషాన్ని, హక్కులను, నిర్ణయాధికారాన్ని పాతర వేసి ఇంటికే పరిమితం అవ్వాల్సి వుంటుంది. ఇది ఏవిధమైన సాధికారత? నాణ్యమైన విద్య, వైద్య సదుపాయాలు అందరికీ అందుబాటులో ప్రభుత్వ అజమాయిషీలో కొనసాగాలి. అందరూ ఉపాధిని హక్కుగా పొందగలగాలి. మహిళలు ఇంటి దగ్గర, పని ప్రదేశంలో చేసే పనిని ఒత్తిడికి గురికాకుండా సమర్థవంతంగా, సమతుల్యతతో చేయగలగడానికి అవసరమైన సదుపాయాలను ప్రభుత్వం కల్పించాలి. పిల్లలు సురక్షితమైన వాతావరణంలో పెరగడానికి అవసరమైన సదుపాయాలను, చర్యలను ప్రభుత్వం చేపట్టాలి. అంటే స్కూళ్లతో పాటు ఆటస్థలాలు, పార్కులు, సాంస్కృతిక వికాసం కోసం లైబ్రరీలు, పాటలు, డాన్సులు నేర్పే సంస్థలను కూడా ప్రభుత్వమే ఏర్పాటు చేయాలి. మరి ఇప్పుడు పరిస్థితి ఏమిటి? ఆటస్థలాలు లేవు. లైబ్రరీలు లేవు. ఆటలు, కళలు నేర్పించడానికి తల్లిదండ్రులు వేల రూపాయలను ఖర్చు చేయాల్సి వస్తోంది. ఎంత మంది తల్లిదండ్రులు వేల రూపాయలను ఖర్చు చేయగల స్థితిలో ఉన్నారు? ఇది వీలుగాని వారు తమ పిల్లలు ఆడుకోవడం కోసం మొబైల్ ఫోన్లు ఇస్తున్నారు. మొబైల్ ఫోన్లను వినియోగించేటప్పుడు తల్లిదండ్రుల/పెద్దల పర్యవేక్షణ అరుదుగా ఉంటోంది. ఫలితంగా పిల్లలు ఏం చూస్తున్నారు, ఏమిటి చేస్తున్నారు అన్నదానిమీద నియంత్రణ లేదు. ఫలితంగా పిల్లల మెదడులు పాడవుతున్నాయి. వ్యసనాలకు లోనవుతున్నారు. పిల్లలను, యువతను పట్టి పీడిస్తున్న మరొక జాడ్యం డ్రగ్స్. గట్టి చర్యలు తీసుకుంటున్నామని చెప్తున్నారే కానీ ఆచరణలో సమస్య పరిష్కారం ఏమాత్రం కాలేదు. ఇంకా వ్యాప్తి చెందుతున్నది. పిల్లలు, యువతలో హింసా ప్రవృత్తి, అరాచక ప్రవృత్తి పెచ్చరిల్లిపోతోంది. ఇటువంటి విష సంస్కృతి మన సమాజంలో ఎలా వచ్చింది? దీనికి కారకులు ఎవరు? కష్టపడకుండా డబ్బులు సంపాదించాలనే ఆలోచన, శ్రమ పట్ల చిన్న చూపు పిల్లల్లో ఎందుకు కలుగుతున్నాయి? కనడానికే భయపడే పరిస్థితులున్న ప్రస్తుత తరుణంలో ఎక్కువ మంది పిల్లలను కనడానికి ఎంత మంది మహిళలు ఇష్టపడతారు? ఒకసారి ఇచ్చే 30, 40 వేల ప్రోత్సాహకాలు ఏ మూలకు సరిపోతాయి? ఇప్పటికే చాలామంది ఈ ప్రోత్సాహకాలు ఏ మూలకూ సరిపోవని లెక్కలు వేసి తేల్చేశారు.

## మన్యంలో 50 శాతం పచ్చదనం పెంపు



**చింతపల్లి, పతాకం న్యూస్:** మన్యంలో 50 శాతం పచ్చదనం పెంచేందుకు అటవీ శాఖ ప్రత్యేక కార్యక్రమం చేపడుతున్నదని స్థానిక డివిజనల్ ఫారెస్టు అధికారి వైవీ నరసింహారావు తెలిపారు. ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఇందుకోసం జిల్లాలో 15లక్షల సీడ్ బాల్స్ తయారు చేస్తున్నట్టు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా పచ్చదనం అభివృద్ధి చేసేందుకు 2.5 కోట్ల సీడ్ బాల్స్ సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాలు జారీ చేశారన్నారు. ఈ మేరకు అటవీ శాఖ ఉద్యోగులు విత్తనాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. విత్తనాల సేకరణ పూర్తికాగానే విద్యార్థులు, డ్వాక్రా సంఘాలు, ఎన్‌జీవోలతో కలిసి సీడ్ బాల్స్ తయారు చేస్తామన్నారు. డివిజన్ పరిధిలో ఏడు లక్షల సీడ్ బాల్స్ లక్ష్యంగా చేసుకోవడం జరిగిందన్నారు. వివిధ రకాల విత్తనాలను 70 శాతం ఆవుపేడ, మరో 30శాతం మట్టితోపాటు కొద్దిగా బొగ్గు కలిపి సీడ్ బాల్స్ తయారు చేస్తామన్నారు. పాఠశాలలు పునఃప్రారంభంకాగానే ఒక్కొక్క విద్యార్థి రెండు సీడ్ బాల్స్ తయారు చేసే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ సీడ్ బాల్స్‌ని వర్షాలు ప్రారంభంకాగానే పచ్చదనం తక్కువగా ఉన్న ప్రాంతాల్లో చల్లుతామన్నారు. శివారు గ్రామాల్లో మనుషులు వెళ్లలేని ప్రాంతాలకు విత్తనాలను డ్రోన్ల సాయంతో చల్లుతామన్నారు. సహజంగా 33శాతం అడవులు ఉండాలని, అయితే రాష్ట్ర ప్రభుత్వం 50శాతం లక్ష్యంగా చేసుకోవడం జరిగిదన్నారు. ఈ విధంగా పచ్చదనం అభివృద్ధి చేయడం వల్ల పర్యావరణాన్ని కాపాడుకోవచ్చునన్నారు. అటవీశాఖ చేపడుతున్న ఈ కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని డీఎఫ్‌వో నరసింహారావు పిలుపునిచ్చారు.

## ఆపరేషన్ క్లీన్ స్వీప్‌తో స్వచ్ఛ విశాఖను నిర్మిద్దాం: ఎమ్మెల్యే వంశీకృష్ణ



**విశాఖపట్నం, పతాకం న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమం ద్వారా స్వచ్ఛమైన విశాఖ నగర నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం లో భాగంగా రెండవ వారం అనగా మే 29 నుండి జూన్ 4 వరకు నిర్వహిస్తున్న నేపథ్యంలో శనివారం ఆయన దక్షిణ నియోజకవర్గంలోని 38వ వార్డు బుక్కా వీధిలో ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని జీవీఎంసీ అదనపు కమిషనర్ పి నల్లనయ్య, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి.నరేష్ కుమార్, జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఎం.నాగలక్ష్మి లతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌ల మంచి ఆలోచనతో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అత్యంత పరిశుభ్రమైన రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమాన్ని ఒక రాష్ట్రం- ఒక పరిశుభ్రత లక్ష్యంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా దక్షిణ నియోజకవర్గంలోని మురికివాడ ప్రాంతమైన 38వ వార్డు బుక్కా వీధిలో స్టార్మ్ వాటర్ డ్రైన్లు, నాలాలు, బ్యాక్‌లేన్ల పరిశుభ్రత పనులను రెండో వారంలో చేపట్టినట్లు పేర్కొన్నారు. కేవలం మున్సిపల్ సిబ్బంది కృషితోనే ఈ కార్యక్రమం విజయవంతం కాదని, ప్రజల సహకారం అత్యంత అవసరమని శాసనసభ్యులు స్పష్టం చేశారు. విశాఖపట్నం రాష్ట్రానికి తలమానికమైన నగరమని, స్వచ్ఛ సర్వేక్షణలో విశాఖ మొదటి ర్యాంకు సాధించేలా ప్రతి పౌరుడు బాధ్యతతో కృషి చేయాలన్నారు. నిత్యం ఇంటిలో వ్యర్థాలను నాలుగు రంగుల డస్ట్ బిన్లలో విభజించి జీవీఎంసీ సిబ్బందికి అందించాలన్నారు. వారానికి ఒక రోజు పరిశుభ్రత కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం ద్వారా నగరాన్ని మరింత అందంగా, పరిశుభ్రంగా తీర్చిదిద్దవచ్చన్నారు. కాలువలు, నాళాలు శుభ్రపరచడం ద్వారా రానున్న వర్షాకాలంలో డ్రైన్లు పొంగిపొర్లకుండా, వర్షపు నీరుతో పాటు మురుగునీరు సాఫీగా ప్రవహించే అవకాశం ఉంటుందని తెలిపారు. తద్వారా దోమలు వృద్ధుని అరికడుతూ పరిశుభ్రతను మెరుగుపరుచుకోవచ్చునన్నారు. అనంతరం జీవీఎంసీ అదనపు కమిషనర్ పి. నల్లనయ్య మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు విశాఖ నగరాన్ని పరిశుభ్ర నగరంగా తీర్చిదిద్దేందుకు "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమాన్ని నెల రోజుల పాటు ప్రతి వార్డులో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.నగర పరిశుభ్రతను మరింత మెరుగుపరచడం, వర్షాకాలంలో నీటి నిల్వలు, డ్రైనేజీ అడ్డంకులు ,దోమల వ్యాప్తిని నివారించడం లక్ష్యంగా జీవీఎంసీ ఆధ్వర్యంలో చేపడుతున్న "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమంలో భాగంగా రెండవ వారానికి సంబంధించిన ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నామన్నారు.

## డీఎస్సీ నిర్వహణపై ఆరోపణలు అవాస్తవం: కోన శశిధర్

**అమరావతి, పతాకం న్యూస్:** డీఎస్సీ నిర్వహణపై వస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ స్పష్టం చేశారు. డీఎస్సీ నియామక ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించినట్లు తెలిపారు. డీఎస్సీలో మెరిట్ ఆధారంగానే అభ్యర్థులను ఎంపిక చేశామని ఆయన పేర్కొన్నారు. మొత్తం 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసినట్లు వెల్లడించారు. ఈ నియామక ప్రక్రియకు రాష్ట్రవ్యాప్తంగా 3.36 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని శశిధర్ తెలిపారు. డీఎస్సీ నియామక ప్రక్రియపై 226 కేసులు దాఖలైనప్పటికీ, కేవలం 148 రోజుల్లోనే నియామకాలను పూర్తి చేసి ప్రభుత్వం రికార్డు సృష్టించిందని విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ తెలిపారు. 154 టీసీఎస్ అయాన్ కేంద్రాల్లో విజయవంతంగా పరీక్షలను నిర్వహించినట్లు కోన శశిధర్ తెలిపారు. డీఎస్సీ ప్రశ్నాపత్రాన్ని ఎవరూ మానిప్యులేట్ చేయలేరని స్పష్టం చేశారు. ప్రశ్నాపత్రం తయారీ నుంచి పరీక్ష నిర్వహణ వరకు పూర్తి స్థాయిలో భద్రతా ప్రమాణాలను పాటించినట్లు వివరించారు. ప్రశ్నాపత్రంలోని ప్రశ్నలను యాక్సెస్ చేసే అవకాశం కేవలం ఇద్దరు సీనియర్ అధికారులకు మాత్రమే ఉంటుందని తెలిపారు. క్వశ్చన్ బ్యాంక్ పాస్‌వర్డ్‌లు ప్రతిరోజూ మారుతూ ఉండటంతో భద్రత మరింత కఠినంగా ఉంటుందని చెప్పారు.

## వినియోగంలో లేని టిడ్కో రాజీవ్ గృహకల్ప ఇళ్ల కేటాయింపులు రద్దు చేసి అర్హులైన పేదలకు అప్పగించాలి

### టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు



**విశాఖపట్నం, పతాకం న్యూస్:** విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు గాజువాక నియోజకవర్గానికి సంబంధించిన పలు కీలక ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా కలెక్టర్‌తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్న ఈ సమావేశంలో అంశాలపై పల్లా శ్రీనివాసరావు స్పష్టమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ... టిడ్కో, రాజీవ్ గృహకల్ప పథకాల కింద కేటాయించిన అనేక ఇళ్లలో లబ్ధిదారులు ఇప్పటికీ నివాసం ఉండడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇళ్ల కేటాయింపులు జరిగి 17 నుంచి 18 సంవత్సరాలు గడిచినా, కొన్ని ఇళ్లకు ఇప్పటికీ తాళాలు కూడా వేయని పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. ఖాళీగా ఉన్న ఇళ్లు అసాంఘిక శక్తులకు అడ్డాలుగా మారుతున్నాయని, గంజాయి, మాదకద్రవ్యాల వినియోగం, ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలకు కేంద్రాలుగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీని ప్రభావం చుట్టుపక్కల నివసిస్తున్న కుటుంబాలపై తీవ్రంగా పడుతోందని పేర్కొంటూ, ఇంతకాలం గడిచినా ఇళ్లలో నివాసం ఉండని లబ్ధిదారుల కేటాయింపులను సమీక్షించి, అవసరమైతే రద్దు చేసి అర్హులైన పేద కుటుంబాలకు తిరిగి కేటాయించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ అంశాన్ని గతంలో పలుమార్లు ప్రస్తావించినప్పటికీ ఆశించిన స్థాయిలో చర్యలు తీసుకోలేదని పేర్కొనగా, ఈసారి జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. గాజువాక నియోజకవర్గ పరిధిలో వితంతువులు, వికలాంగులు కొత్తగా దరఖాస్తు చేసుకున్న పెన్షన్ల మంజూరులో జాప్యం జరుగుతోందని ప్రస్తావించారు. అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు త్వరితగతిన మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని డీఆర్‌డీఏ పీడీ, సంబంధిత అధికారులను కోరారు. గంగవరం, దిబ్బపాలెం గ్రామాలకు చెందిన గంగవరం పోర్టు నిర్వాసితులకు చెల్లించాల్సిన రూ.లక్ష చొప్పున జీవనభృతి, ఇతర ఆర్థిక ప్రయోజనాల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని పల్లా శ్రీనివాసరావు అధికారులను కోరారు. నిర్వాసితుల సమస్యలు చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్నాయని, వారికి రావాల్సిన నిధులను తక్షణమే జమ చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ అంశంపైనా జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి, పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. గాజువాక నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రతి వేదికపై ప్రస్తావిస్తూ వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా, పెండింగ్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించేలా అధికార యంత్రాంగంతో సమన్వయం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో విశాఖపట్నం జిల్లా ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## టిడ్కో ఇళ్ల లబ్ధిదారులకు న్యాయం చేయాలి

**విశాఖపట్నం, పతాకం న్యూస్**: టిడ్కో ఇళ్ల కోసం లక్షల రూపాయలు డీడీల రూపంలో చెల్లించి, బ్యాంకు రుణాల ఈఎంఐలు సైతం భరిస్తున్న లబ్ధిదారులకు ఇప్పటికీ ఇళ్లను కేటాయించకపోవడం అన్యాయమని ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే, బీజేపీ ఫ్లోర్ లీడర్ శ్రీ పి. విష్ణుకుమార్ రాజు పేర్కొన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన దిశ సమావేశంలో ఆయన ఈ అంశాన్ని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఉత్తర నియోజకవర్గ పరిధిలోని అనేక మంది లబ్ధిదారులు టిడ్కో ఇళ్ల కోసం అన్ని అర్హతలు పూర్తి చేసి డీడీలు చెల్లించినప్పటికీ, సంవత్సరాలుగా ఇళ్ల కోసం ఎదురుచూడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్ల కోసం ఎదురుచూస్తున్న పేద, మధ్యతరగతి కుటుంబాలు ఒకవైపు అద్దె భారం, మరోవైపు బ్యాంకు రుణాల ఈఎంఐలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. డీడీలు చెల్లించిన అర్హులైన లబ్ధిదారులకు తక్షణమే ఇళ్లను కేటాయించాలన్నారు.

(మొదటిపేజీ తరువాయి)

## చంద్రబాబు హర్షం

కార్యకర్తలు, నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. 'తెలంగాణ టీడీపీ సీనియర్ నేత బక్కని నర్సింహులు చేసిన కొన్ని వ్యాఖ్యలు సరికావు. ఎంతో చరిత్ర, నేపథ్యం ఉన్న ప్రాంతాల గురించి మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. తెలుగువారు ఎక్కడ ఉన్నా తెలుగుజాతి ఒక్కటే.. ఏ ఒక్కరి మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడకూడదు. టీడీపీ పుట్టిందే తెలంగాణ గడ్డపై, తెలంగాణలో ఇప్పటికీ బలమైన క్యాడర్ ఉంది. టీడీపీ ఆవిర్భావం తర్వాత తెలంగాణలో సామాజిక న్యాయం, అభివృద్ధికి బాటలు పడ్డాయి. తెలంగాణలో ఉత్సాహంగా మహానాడు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉంది. మహానాడులో ఆమోదించిన 33% మహిళా రిజర్వేషన్ల అంశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి' అని అన్నారు.

## ఆర్టీసీని ప్రైవేటీకరించం

రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో వెడల్పయిన ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను నిర్మించాలి. ఎన్ఏడీ, హనుమంతువాక, ఎల్ఐసీ కూడలి వంటి చోట్ల ఇవి అవసరం. విశాఖలో చేపట్టనున్న 3 కారిడార్లలో కీలకమైన స్టీల్ ప్లాంట్ నుంచి కొమ్మాది మధ్య దాదాపు 25 కిలోమీటర్ల పొడవైన కారిడార్‌లో డబుల్ డెక్కర్ మెట్రో రైల్ నిర్మించాలని రాష్ట్రం ప్రతిపాదించింది. ఇందుకోసం ఈ మార్గంలో ప్రస్తుత నేషనల్ హైవేపై ఫ్లైఓవర్ నిర్మించాలని సూచించింది. దాని పైన డబుల్ డెక్కర్ మెట్రో కారిడార్ నిర్మించి మెట్రో రైలు నడపాలి అన్నదే ప్రణాళిక. జాతీయ రహదారి మధ్యలో నుంచి కారిడార్ నిర్మించి మెట్రో రైల్ నడపడం అనేది ఉత్తమ మార్గమని, ఫ్లై ఓవర్?పై డబుల్ డెక్కర్ ద్వారా ఆశించిన స్థాయిలో ప్రయాణికుల నుంచి ఆదరణ అనుమానం అన్న సందేహాన్ని కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రిత్వశాఖ వ్యక్తం చేసింది. ప్రాజెక్టు అంచనా వ్యయం కూడా పెరుగుతుందని తెలియజేసింది. విశాఖ మెట్రో తొలి దశ ప్రాజెక్టుకు రూ. 11,000 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఈ మెట్రోను మొదటి దశలో మూడు కారిడార్లలో నిర్మించాలని డీపీఆర్ సైతం సిద్ధం చేశారు. మూడు కారిడార్లలో కలిపి మొత్తం 46.22 కిలోమీటర్ల, 43 మెట్రో స్టేషన్లను నిర్మించనున్నారు. ఈ మెట్రోరైల్ ప్రాజెక్టును డబుల్ డెక్కర్ విధానంలో నిర్మించేలా డీపీఆర్ సిద్ధం చేశారు. ఈ ప్రాజెక్టులో ఎన్?ఏడీ, తాటిచెట్లపాలెం, గురద్వారా, మద్దిలపాలెం, హనుమంతువాక వద్ద ఇంటిగ్రేటెట్ మెట్రో స్టేషన్లు ఉండనున్నాయి.

# విశాఖకు రూ.1500 కోట్ల ప్రాజెక్టులు: ఎంపీ శ్రీభరత్



**విశాఖపట్నం, పతాకం న్యూస్:** కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్ష నిర్వహించేందుకు దిశ సమావేశం ఒక మంచి వేదికగా నిలుస్తోందని విశాఖ ఎంపీ శ్రీభరత్ అన్నారు. దిశ సమావేశంలో 33 విభాగాలకు చెందిన అధికారులతో పలు అభివృద్ధి అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతున్న విశాఖపట్నాన్ని అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని ఆయన పేర్కొన్నారు. అర్బన్ చాలెంజ్ ఫండ్ కింద విశాఖకు రూ.1,500 కోట్ల విలువైన ప్రాజెక్టులు మంజూరైనట్లు వెల్లడించారు. మధురవాడ జోన్‌లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీటి సరఫరా, నగర నీటి పంపిణీ వ్యవస్థ బలోపేతం వంటి కీలక ప్రాజెక్టులు చేపడుతున్నామని చెప్పారు. ఈ ప్రాజెక్టుల పురోగతిపై దిశ సమావేశంలో సమీక్షించినట్లు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో విశాఖలో అభివృద్ధి పనులు మందగించాయని, అనేక కీలక ప్రాజెక్టులు పక్కనపెట్టబడటంతో వాటి వ్యయం ప్రస్తుతం భారీగా పెరిగిందని శ్రీభరత్ విమర్శించారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నిలిచిపోయిన ప్రాజెక్టులను ఇప్పుడు కొత్త పథకాల ద్వారా తిరిగి ముందుకు తీసుకువస్తున్నామని తెలిపారు. విశాఖ నగరంలో డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి కోసం మరోసారి అర్బన్ చాలెంజ్ ఫండ్ కింద ప్రతిపాదనలు సమర్పిస్తున్నామని చెప్పారు. అలాగే విశాఖ బీచ్‌లో లభించే ఖనిజ సంపదను త్వరలో వినియోగంలోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ, దిశ సమావేశంలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై సమగ్ర సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి అంశాన్ని పూర్తిస్థాయిలో పరిశీలించామని, విశాఖ అంతర్జాతీయ గుర్తింపు పొందే దిశగా వేగంగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విశాఖ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని, ప్రతి మూడు నెలలకు ఒకసారి దిశ సమావేశాలు నిర్వహించడం వల్ల అభివృద్ధి కార్యక్రమాల అమలులో మంచి ఫలితాలు కనిపిస్తున్నాయని గణబాబు తెలిపారు.

## వార్డుల పునర్విభజనపై హైకోర్టు స్టే



**విశాఖపట్నం, పతాకం న్యూస్:** జీవీఎంసీ పరిధిలో వార్డుల పునర్విభజనపై హైకోర్టు స్టే విధించింది. కోర్టు సెలవులు ముగిసేంత వరకు ఆ ప్రక్రియను నిలుపుదల చేయాలని ఆదేశించింది. రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేషన్లు, మునిసిపాలిటీలు, నగర పంచాయతీల్లో వార్డుల సంఖ్యను 2011 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకుని పెంచాలని ప్రభుత్వం ఏప్రిల్ 29న షెడ్యూల్ జారీచేసింది. నగర జనాభా 15 లక్షల కంటే ఎక్కువ ఉంటే వార్డుల సంఖ్యను 120కి పెంచాలని స్పష్టం చేయడంతో జీవీఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు ప్రస్తుతం ఉన్న 98 వార్డులను ఆ మేరకు పునర్విభజన చేస్తూ ప్రక్రియను పూర్తిచేశారు. ఒక్కో వార్డులో సగటున 18,540 మంది ఉండేలా విభజించారు. వార్డుల సరిహద్దులతో కూడిన ముసాయిదాను పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్ ఈనెల 18న ప్రాథమిక నోటిఫికేషన్ విడుదల చేశారు. వార్డుల పునర్విభజనపై ప్రజల నుంచి దాదాపు 2,240 అభ్యంతరాలు వచ్చాయి. వాటిలో 1,900 వార్డుల సంఖ్యను 150కి పెంచాలని కోరుతూ వచ్చినవే కాగా...అందులో 1,843 ఒక్క తూర్పు జోన్ పరిధిలో నుంచే అందడం విశేషం. ఉత్తర నియోజకవర్గం నుంచి కేవలం ముగ్గురు మాత్రమే వార్డుల సంఖ్యను 150కి పెంచాలని అధికారులను కోరారు. ప్రజల నుంచి అందిన అభ్యంతరాల్లో పరిశీలించదగిన వాటికి అనుగుణంగా వార్డుల పునర్విభజన ముసాయిదాలో జీవీఎంసీ అధికారులు మార్పులుచేర్పులు చేసి, రాష్ట్ర ప్రభుత్వానికి పంపించాల్సి ఉంది. ఈలోగా రాష్ట్రవ్యాప్తంగా పట్టణ స్థానిక సంస్థల్లో వార్డుల సంఖ్యను మరింత పెంచాలని కోరుతూ కొందరు హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై కోర్టులో విచారణ జరగడంతో ఇరుపక్షాల వాదనలు విన్న తర్వాత వేసవి సెలవులు ముగిసేంత వరకు వార్డుల పనర్విభజన ప్రక్రియను నిలుపుదల చేయాలని స్టే విధించింది.

## రాంబిల్లిలో మరో డేటా సెంటర్!



**అనకాపల్లి, పతాకం న్యూస్:** జిల్లాలో మరో డేటా సెంటర్ ఏర్పాటు కానున్నది. రాంబిల్లి మండలంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు ఇప్పటికే భూమిపూజ జరిగిన విషయం తెలిసిందే. తాజాగా ప్రముఖ దిగ్గజ సంస్థ టాటా సైతం రాంబిల్లి మండలంలో డేటా సెంటర్ ఏర్పాటుకు సిద్ధమవుతున్నది. సముద్ర తీర ప్రాంతానికి సమీపంలో ఉండడం, సమృద్ధిగా నీరు, విద్యుత్తు అందుబాటులో వుండడం, జాతీయ రహదారి, రైల్వే లైన్, పోర్టులు చేరువలో వుండడంతో జిల్లాలో డేటా సెంటర్ల ఏర్పాటుకు దిగ్గజ సంస్థలు ముందుకు వస్తున్నాయి. అచ్యుతాపురం, రాంబిల్లి మండలాల పరిధిలో ప్రభుత్వం రెండో విడత సేకరించిన నాన్ సెజ్ ప్రాంతంలోని టాటా డేటా సెంటర్ ఏర్పాటుకు భూముల కేటాయింపు కోసం ఏపీఐఐసీ అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్టు తెలిసింది. గూగుల్ సంస్థ విశాఖ నగరంలో రెండుచోట్లతోపాటు రాంబిల్లి మండలంలో డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకు రావడంతో పెట్టుబడిదారుల్లో విశ్వాసం పెరుగుతున్నది. ఈ సమయంలో టాటా గ్రూపు కూడా అత్యాధునిక డేటా సెంటర్ ఏర్పాటుకు ఆసక్తి చూపుతుండడంతో జిల్లాలో అభివృద్ధి మరింత వేగం పుంజుకుంటుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రాంబిల్లి మండలంలో గూగుల్ డేటా సెంటర్‌కు భూములు కేటాయించిన ప్రదేశానికి సమీపంలోనే టాటా డేటా సెంటర్ ఏర్పాటుకు 200 ఎకరాలు కేటాయించేందుకు ఏపీఐఐసీ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. టాటా సంస్థ ప్రతినిధులు ఇప్పటికే రాంబిల్లి మండలంలో స్థలాన్ని పరిశీలించినట్టు తెలిసింది. అధికారవర్గాల సమాచారం ప్రకారం డేటా సెంటర్ ఏర్పాటుకు టాటా సంస్థ రూ.5 వేల కోట్ల పెట్టుబడి పెట్టే అవకాశం ఉంది. డేటా సెంటర్‌కు అనుబంధంగా కాల్‌సెంటర్ పార్కును కూడా ఏర్పాటు చేయనుంది. దీనివల్ల మూడు వేల మందికి ప్రత్యక్షంగా మరో మూడు వేల మందికి పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు.

## నాందేడ్ రైల్వే ఉద్యోగుల రిలీవ్‌కు అడ్డంకులు!

**విశాఖపట్నం, పతాకం న్యూస్:** విశాఖపట్నం కేంద్రంగా జూన్ ఒకటో తేదీ నుంచి ఆపరేషన్లు ప్రారంభించనున్న దక్షిణ కోస్తా జోన్‌కు ఇంకా పూర్తిస్థాయిలో ఉద్యోగులు రాలేదు. పలు జోన్లలో ఉద్యోగులను అక్కడి అధికారులు రిలీవ్ చేయడానికి ఇష్టపడడం లేదు. మహారాష్ట్రంలోని నాందేడ్‌లో 30 మంది ఉద్యోగులకు ఎన్‌ఓసీ ఇచ్చి మూడు నెలలైంది. అందులో మహిళలు కూడా ఉన్నారు. వారంతా రిలీవ్ చేయాలని, విశాఖ వెళ్లి విధుల్లో చేరతామని కోరుతుంటే అక్కడి అధికారులు అకారణంగా ఇబ్బంది పెడుతున్నారని రైల్వే వర్గాలు తెలిపాయి. దీనిపై ఉన్నతాధికారులు జోక్యం చేసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

### అందుబాటులోకి

## 'వైజాగ్ సిటీ పోలీస్' వెబ్‌సైట్



**విశాఖపట్నం, పతాకం న్యూస్:** నగర వాసులకు పోలీస్ సేవలను మరింత చేరువ చేసేందుకు కమిషనర్ శంఖబ్రతబాగ్చి 'వైజాగ్ సిటీ పోలీస్' పేరుతో ప్రత్యేక వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తెచ్చారు. ఎవరైనా స్మార్ట్ ఫోన్ ద్వారా పోలీస్ వెబ్‌సైట్‌లోకి లాగిన్ అయి వివరాలను ఎంటర్ చేస్తే సంబంధిత పోలీసులు తక్షణం సహాయం అందజేస్తారు. ఒక సీఐ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బృందం మూడు నెలలు శ్రమించి ఈ వెబ్‌సైట్‌ను తీర్చిదిద్దారు. గూగుల్‌లో వైజాగ్ సిటీ పోలీస్ వెబ్‌సైట్‌ను ఓపెన్ చేయగానే సర్వీసెస్ ఫర్ సిటిజన్ అనే అప్షన్ వస్తుంది. అందులో ట్రాఫిక్ విభాగానికి సంబంధించి ఈ-చలాన్ అనే ఆప్షన్ ఉంటుంది. దీనిని క్లిక్ చేసిన తర్వాత వాహనం నంబరు ఎంటర్‌చేస్తే ఎన్ని ఈ-చలాన్‌లు ఉన్నాయి, ఎన్ని చెల్లించారు? ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి తెలుస్తుంది. అలాగే సైబర్ క్రైమ్, బ్యాంకింగ్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ ఆప్షన్‌ను క్లిక్ చేయగానే 1930 హెల్ప్ లైన్‌తోపాటు డబ్బులు పోగొట్టుకున్న ఖాతా వివరాలు, పోగొట్టుకున్న మొత్తం వంటి వివరాలను నమోదుచేస్తే సంబంధిత విభాగం పోలీసులు, బ్యాంకు అధికారుల సమన్వయంతో సైబర్ నేరగాళ్లు కొల్లగొట్టిన డబ్బు ఏ ఖాతాకు ట్రాన్స్‌ఫర్ అయిందో తెలుసుకుని ఆ అకౌంట్‌ను ఫ్రీజ్ చేయిస్తారు. తర్వాత బాధితులు ఏం చేయాలో నేషనల్ ఏజెన్సీ గైడ్ చేస్తుంది. ఇక, ఏదైనా పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుకు సంబంధించిన స్థితిగతులు, నిందితుల వివరాలు, అరెస్టులు, రిమాండ్ రిపోర్టు, చార్జిషీట్ ఫైలింగ్ వంటి వివరాలను తెలుసుకోవాలంటే నో యువర్ కేస్ స్టేటస్ అనే ఆప్షన్‌ను ఎంపిక చేసుకుంటే, అన్ని వివరాలు తెలుసుకోవచ్చు. ఎవరైనా ఫోన్ పోగొట్టుకున్నా, లేదా చోరీకి గురైనా వెబ్‌సైట్‌లోకి వెళ్లి చాట్‌బాట్ ఆప్షన్‌ను ఎంపిక చేసుకుని పోగొట్టుకున్న ఫోన్ వివరాలను నమోదుచేస్తే దానిని ట్రాక్ చేసి బాధితులకు అందజేస్తారు. కుటుంబంలో ఎవరైనా సభ్యులు కనిపించకపోయినా, తీర్థయాత్రలు, రద్దీ ప్రాంతాలకు వెళ్లినప్పుడు పిల్లలు తప్పిపోయినా వారి వివరాలను వెబ్‌సైట్‌లోకి వెళ్లి ఫొటోతోపాటు ఇతర గుర్తులను నమోదుచేస్తే పోలీసులు వాటి ఆధారంగా దర్యాప్తుచేసి పట్టుకుని తిరిగి అప్పగించేందుకు యత్నిస్తారు. వాహనాలు చోరీకి గురైనట్టయితే ఫొటో, వివరాలను వెబ్‌సైట్‌లో నమోదుచేస్తే నిఘా పెట్టి పట్టుకునేందుకు యత్నిస్తారు. పోలీస్ సేవలు, ఇతర వివాదాలపై పీజీఆర్‌ఎస్‌లో ఫిర్యాదు చేస్తే వాటి వివరాలతోపాటు అధికారులు తీసుకున్న చర్యలు పబ్లిక్ గ్రీవెన్స్ పోర్టల్‌లో పొందుపరుస్తారు. ఎవరైనా తుపాకీ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకోవడంతోపాటు అధికారులు తీసుకున్న చర్యలను కూడా వెబ్‌సైట్‌లో తెలుసుకునే సదుపాయం కల్పించారు. నగరంలో 22 శాంతి భద్రతల పోలీస్ స్టేషన్లు ఉండడంతో వాటి పరిధి, ఎవరిని కలవాలి, ఫోన్ నంబర్లు 'నో యువర్ పోలీస్ స్టేషన్' పోర్టల్‌లో అందుబాటులో ఉంచారు. కమిషనరేట్ పరిధిలో పనిచేసే అధికారుల క్రమం, పేరు, ఫోన్ నంబరు, పాత నేరస్థుల వివరాలు కూడా వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు.

## 170 కిలోల గంజాయి స్వాధీనం



**గూడెంకొత్తవీధి, పతాకం న్యూస్:** ఒడిశా నుంచి మైదాన ప్రాంతాలకు తరలిస్తున్న 170 కిలోల గంజాయిని పట్టుకుని నలుగురి నిందితులను అరెస్టు చేసినట్టు స్థానిక ఎస్ఐ సురేశ్ కుమార్ తెలిపారు. ఎస్ఐ అందించిన వివరాలిలా ఉన్నాయి. ముందస్తు సమాచారంతో మండల కేంద్రంలోని పాతవీధిలో పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. చింతపల్లి వైపు వెళుతున్న ఓ కారు, ద్విచక్రవాహనాన్ని పోలీసులు తనిఖీ చేయగా గంజాయి బయటపడింది. గంజాయి తరలిస్తున్న చిత్తూరుకి చెందిన దామోదరం, రాజానగర్‌కి చెందిన సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, జీకేవీధికి చెందిన మార్కు అలియాస్ సిద్ధులను పట్టుకున్నారు. నిందితుల నుంచి 170 కిలోల గంజాయి, కారు, ద్విచక్రవాహనం స్వాధీనం చేసుకున్నారు. నిందితులను చింతపల్లి న్యాయస్థానంలో హాజరుపర్చగా న్యాయమూర్తి రిమాండ్ విధించారని ఎస్ఐ సురేశ్ కుమార్ తెలిపారు. ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది, వీఆర్వో అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

## ఆదివాసీల హక్కులపై కేంద్రం దాడి: బాబూరావు




**అరకులోయ, పతాకం న్యూస్:** ఆదివాసీల హక్కులపై కేంద్ర ప్రభుత్వం దాడి చేస్తోందని, దీన్ని అందరూ ఖండించాలని ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ వైస్ చైర్మన్, మాజీ ఎంపి మిడియం బాబూరావు అన్నారు. ఆదివాసీలకు మత ప్రాతిపదికన రిజర్వేషన్ వ్యతిరేకమని, ఎన్నికల హామీల అమలులో చంద్రబాబుకు చిత్తశుద్ధి కొరవడిందని విమర్శించారు. అరకులోయలోని ఆదివాసీ గిరిజన సంఘం భవనంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలోని గిరిజన తెగలు అనాది కాలం నుంచి తమ సొంత ఆచారాలు, సంప్రదాయాలు, మత విశ్వాసాలతో ప్రకృతి ఆరాధనతో జీవిస్తున్నాయని తెలిపారు. 1961 జనాభా లెక్కల తరువాత జరిగిన అన్ని సెన్సస్‌లలో ఆదివాసీలను బలవంతంగా హిందువులుగా నమోదు చేయడం పూర్తిగా తప్పని పేర్కొన్నారు. 2027 జన గణనలో ఆదివాసులందరినీ షెడ్యూల్ ట్రైబల్‌లోనే నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసీలు చర్చికి, మసీదుకు వెళ్తే ఎస్‌టి హోదా కోల్పోతారంటూ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను బాబూరావు ఖండించారు. ఎస్‌టి రిజర్వేషన్ మతం ఆధారంగా కాకుండా తెగలు, 5వ, 6వ షెడ్యూల్ ప్రాంతాల ఆధారంగా రాజ్యాంగం కల్పించిన హక్కు అని స్పష్టం చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 ప్రతి పౌరునికీ మత స్వేచ్ఛను కల్పిస్తోందని గుర్తుచేశారు. దాన్ని రిజర్వేషన్‌తో ముడిపెట్టడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. ఆదివాసీల ప్రత్యేక సంస్కృతి, సంప్రదాయాలను గుర్తించే ఆర్టికల్ 342ను సవరించే ప్రయత్నాలు చేయడం అన్యాయమని, కేంద్ర ప్రభుత్వం మనుధర్మాన్ని అమలు చేయాలని చూస్తోందని విమర్శించారు. ఆదివాసీ తెగల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే కుట్ర జరుగుతోందని తెలిపారు. అరకు ఎన్నికల సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన జీవో నెంబర్ 3 పునరుద్ధరణ హామీని రెండున్నర సంవత్సరాలు గడిచినా అమలు చేయలేదని విమర్శించారు. ఆ జిఒ ఉన్నప్పుడు గతంలో ఆదివాసీలకు శత శాతం రిజర్వేషన్ ఏజెన్సీలో ఉండేదని, ఉద్యోగాలు దక్కేవని తెలిపారు. దాన్ని 6.5 శాతానికి తగ్గించడం అన్యాయమన్నారు. 2026 మెగా డిఎస్‌సికి ముందు శత శాతం రిజర్వేషన్లు కల్పించి స్థానిక రిజర్వేషన్ ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రపతి, గవర్నర్ విచక్షణాధికారాలను వినియోగించి ఆర్డినెన్స్ ద్వారా జిఒ నెంబర్ 3ని పునరుద్ధరించాలని కోరారు. మహానాడులో ఆదివాసీ సమస్యలపై కనీస ప్రస్తావన చేయకపోవడం చంద్రబాబు చిత్తశుద్ధిపై అనుమానాలు కలిగిస్తోందన్నారు. అల్లూరి జిల్లాలో ఆరు హైడ్రో పవర్ ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చి సుమారు 20 వేల ఎకరాల గిరిజన అటవీ భూములను స్వాధీనం చేసుకోవడాన్ని గిరిజనులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. మీడియా సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిలో సురేంద్ర, ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ నాయకులు పి.అప్పలనర్స, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.బాలదేవ్, బుజ్జి బాబు పాల్గొన్నారు.

## ముగియనున్న గృహగణన



**అరకులోయ, పతాకం న్యూస్:** జనగణనలో కీలకమైన గృహగణన చివరి దశకు వచ్చింది. ఈనెల ఒకటో తేదీన జిల్లాలో గృహ గణన మొదలైంది. శనివారంతో ముగియనున్నది. నగరం, గ్రామీణ ప్రాంతాల్లో కలిపి 10,15,067 ఇళ్లలో 26.18 లక్షల మంది ఉంటారని తొలుత అధికారులు అంచనా వేశారు. జీవీఎంసీ పరిధిలో 9,33,710 ఇళ్లలో 24,70,527 మంది జనాభా ఉంటారని అంచనా వేయగా, 9,24,699 ఇళ్ల గణన పూర్తిచేశారు. ఆయా ఇళ్లలో 24,06,114 మంది ఉన్నట్టు లెక్కించారు. గ్రామీణ ప్రాంతంలోని నాలుగు మండలాల్లో 81,130 ఇళ్లు, 2,07,699 మంది జనాభా ఉంటారని అంచనా వేశారు. అయితే 81,357 (అంచనా కంటే ఎక్కువ) ఇళ్లు, 2,12,233 మంది జనాభా ఉన్నట్టు సిబ్బంది గణనలో తేలింది. నగరంలో పలుచోట్ల ముఖ్యంగా అపార్టుమెంట్లులో ఉన్న కుటుంబాలు పూర్తి వివరాలు ఇవ్వడానికి ముందుకురావడం లేదు. దీంతో వారి వద్దకు ఒకటికి, రెండుసార్లు సిబ్బంది వెళ్లాల్సి వస్తోంది. గృహగణన శనివారంతో ముగించాల్సి ఉంది. అందువల్ల నగరంలో శతశాతం ఇళ్లకు వెళ్లి వివరాలు సేకరించాలని ఎన్యుమటరేటర్లను జిల్లా యంత్రాంగం ఆదేశించింది.

## ప్రకృతి సాగు ఎంతో మేలు



**పాడేరు, పతాకం న్యూస్:** గిరిజన ప్రాంతంలో రైతులు అవలంబిస్తున్న ప్రకృతి వ్యవసాయ పద్ధతులు ఎంతో మేలని నీతి అయోగ్ అధికారి గుల్జార్ నటరాజన్ అన్నారు. మండలంలో రైతు సాధికారత సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పరిశీలించారు. మండలంలోని రాములుపుట్టు బయో రిసోర్సు సెంటర్, అక్కడ ఏర్పాటు చేసిన చిరుధాన్యాల ప్రదర్శనను ఆయన పరిశీలించారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం వచ్చే ప్రకృతి వ్యవసాయం చేయాలని ఆయన సూచించారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో పంట సాగు, చేపట్టాల్సిన చర్యలపై రైతు సాధికారత సంస్థ రూపొందించిన ప్రత్యేక సంచికను ఆయన ఆవిష్కరించారు. అనంతరం మినుములూరులోని అంగన్‌వాడీ కేంద్రం, గ్రామ సచివాలయాన్ని, మోదాపల్లిలో కాఫీ తోటలను ఆయన పరిశీలించారు. మినుములూరు అంగన్‌వాడీ కేంద్రంలో పలువురు గర్భిణులకు సీమంతాలు నిర్వహించిన, అక్కడ చిన్నారులతో ఆయన ముచ్చటించారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టి.నిషాంతి, ఐటీడీఏ పీవో ఆదిత్యవర్మ, జిల్లా రైతు సాధికారత సంస్థ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎల్.భాస్కరరావు, సమగ్ర శిక్ష ఏపీసీ స్వామినాయుడు, పలు శాఖల అధికారులు, గిరిజన రైతులు పాల్గొన్నారు.

## పరిశ్రమలను వేగంగా పూర్తి చేయాలి



**విజయనగరం, పతాకం న్యూస్:** జిల్లాకు మంజూరైన పరిశ్రమలు, పారిశ్రామిక ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయడానికి సంబంధింత శాఖలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ రామసుందర్ రెడ్డి ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిశ్రమల స్థాపనకు అవసరమైన భూసేకరణ వేగవంతం చేయాలన్నారు. జిల్లాలో ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ప్లాంట్ ఏర్పాటు కోసం రా?ధికా వెజిటబుల్ ఆయిల్స్ ప్రైవేటు లిమిడెట్ రూ.240 కోట్ల పెట్టుబడితో ముందుకు వచ్చిందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా 304 మందికి ఉపాధి లభించనుందని తెలిపారు. సూపర్ స్పిన్నర్స్ లిమిటెడ్ కార్న్ ఫీడ్ సముదాయం కోసం రూ.857 కోట్ల పెట్టుబడితో ప్రతిపాదనలు సమర్పించిందన్నారు. మహామాయ ఇండస్ట్రీస్ లిమిటెడ్ సమగ్ర ఉక్కు పరిశ్రమ కోసం రూ.2063 కోట్లతో ప్రాజెక్టు చేపడుతుందన్నారు. దీనిద్వారా వెయ్యి మందికి ఉపాధి లభించే అవకాశం ఉందన్నారు. జేఎస్టీడబ్ల్యూ ఇండస్ట్రీయల్ పార్క్ లిమిటెడ్ ఆధ్వర్యంలో మల్టీ యుటిలిటీ ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటు కోసం రూ.531 కోట్ల పెట్టుబడితో ప్రతిపాదన వచ్చిందని తెలిపారు. దీనిద్వారా సుమారు 45 వేలు మందికి ఉపాధి అవకాశాలు కలగనున్నాయని చెప్పారు. భూసేకరణ, సర్వే నెంబర్లు సమస్యల పరిష్కారానికి అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎంవోయూ ప్రాజెక్టుల కింద స్టీల్ ఎక్స్ఛేంజ్ ఇండియా లిమిటెడ్ రూ.3,450 కోట్లతో ఉక్కు తయారీ పరిశ్రమ, స్టీల్ ఎక్స్ఛేంజ్ ఇన్‌ఫ్రా లాజిస్టిక్స్ లిమిటెడ్ రూ.1200 కోట్లతో మల్టీ మోడల్ లాజిస్టిక్స్ పార్కు ఏర్పాటుకు ప్రతిపాదనలు వచ్చాయని, ఈ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. అన్సుమి స్పేస్ కార్పొరేషన్ ఏరోస్పేస్ డిఫెన్స్ రంగంలో రూ.600 కోట్ల పెట్టుబడితో ముందుకు రాగా, వైశాఖి గ్రోత్ కారిడార్ ఇండస్ట్రియల్ పార్కు కోసం రూ.250 కోట్లతో ప్రతిపాదనలు చేసిందని, రుషిల్ డెక్కర్స్ సంస్థ రూ.200 కోట్లతో వినీర్స్, పార్టికల్ బోర్డు పరిశ్రమను, ఎలైట్ లాజిక్స్ ఎగ్జిమ్ ఏజెన్సీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రూ.165 కోట్లతో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు ఆసక్తి చూపుతున్నాయని కలెక్టర్ వివరించారు. ఈ ప్రాజెక్టులు కార్యరూపం దాల్చితే జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి వేగవంతమై వేలాది మందికి ఉపాధి అవకాశాలు కలగనున్నాయని తెలిపారు. పరిశ్రమలు, రెవెన్యూ అధికారులు సమన్వయంతో క్షేత్ర స్థాయిలో పర్యటించి నివేదికలు సమర్పించాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు సుధాసాగర్, రామ్మోహన్‌రావు, జిల్లా పరిశ్రమలు శాఖ మేనేజర్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్, ఇంటర్‌లో ప్రతిభ కనబరిచిన 'సంక్షేమ' విద్యార్థులకు సన్మానం




**విజయనగరం, పతాకం న్యూస్:** ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులను విద్యాపరంగా ఉన్నత శిఖరాలకు చేర్చడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సాంఘిక సంక్షేమ హాస్టల్స్, గురుకుల విద్యాలయాలు, వసతి గృహాల విద్యార్థులు, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, సిబ్బందికి 2025-26కు సంబంధించి ఎస్ఎస్‌సి, ఇంటర్‌లో అత్యుత్తమ ర్యాంకులు సాధించినందుకు సన్మాన కార్యక్రమాన్ని సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యాన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి డోలా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. చదువే జీవితాన్ని మార్చగల శక్తిమంతమైన సాధనమన్నారు. మంత్రి నారా లోకేష్ ప్రవేశపెట్టిన '100 డేస్ యాక్షన్ ప్లాన్' ఫలితంగా గురుకులాలు, హాస్టళ్ల విద్యార్థులు పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించారన్నారు. గ్రామీణ ప్రాంతాల ఆడపిల్లలకు సురక్షిత వాతావరణంలో నాణ్యమైన విద్య అందిస్తున్నామన్నారు. విద్యార్థుల భద్రత కోసం హాస్టళ్లలో సిసి కెమెరాలు, శానిటేషన్ కోసం ప్రత్యేక అవుట్‌సోర్సింగ్ వ్యవస్థ, ఆరోగ్య పరిరక్షణ కోసం ఆధునిక సేవలు అందుబాటులోకి తెచ్చామన్నారు. సాంఘిక, గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి ఎంఎం నాయక్ మాట్లాడుతూ.. పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో సాధించిన మార్కులు జీవితాంతం గుర్తుంటాయని, వీటి ఆధారంగా తమ భవిష్యత్తును మలచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయిలో మొదటి, రెండు, మూడు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలతో పాటు రూ.20 వేలు, రూ.15 వేలు, రూ.10 వేలు నగదు బహుమతులు అందజేశారు. జిల్లా స్థాయి టాపర్లను ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలతో సత్కరించారు. అత్యుత్తమ ఫలితాల సాధనలో విశేష కృషి చేసిన అధికారులు, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎస్‌డబ్ల్యూఆర్ఇఐఎస్ కార్యదర్శి వి ప్రసన్న వెంకటేష్, సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టర్ బి లావణ్య వేణి తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ సిబ్బందికి సమ్మర్ కిట్లు పంపిణీ

**విశాఖపట్నం, పతాకం న్యూస్:** వేసవి వేడిమి నుంచి రక్షణకు జిల్లాలోని పోలీసు సిబ్బందికి సమ్మర్ కిట్లను ఎస్పీ అమిత్ బర్దార్ శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కిట్టులో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, వాటర్ బాటిళ్లు, హాట్, కూలింగ్ గ్లాసులు, హ్యాండ్ గ్లవ్స్‌ను అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ అమిత్ బర్దార్ మాట్లాడుతూ అధిక ఉష్ణోగ్రతల్లో విధులు నిర్వహించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఎక్కువసేపు ఎండలో నిలబడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఆరోగ్య సమస్యలు వచ్చిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని, ఎక్కుగా నీటిని సేవించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ బి.అప్పలనాయుడు, డీసీఆర్‌బీ సీఐ జి.సంజీవరావు, పాడేరు స్టేషన్ సీఐ డి.దీనబందు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రేవల్లపాలెం రోడ్డుకు ఎట్టకేలకు మోక్షం 12 ఏళ్ల నిరీక్షణకు తెర దించిన ఎమ్మెల్యే గంటా



**మధురవాడ, పతాకం న్యూస్:** జీవీఎంసీ ఆరో వార్డు పరిధి మధురవాడ నుంచి రేవల్లపాలెం వెళ్లే 80 అడుగుల మాస్టర్ ప్లాన్ రోడ్డు నిర్మాణ పనులకు ఎట్టకేలకు మోక్షం లభించింది గత 12 సంవత్సరాలుగా వివిధ కారణాల వల్ల నిలిచి పోయిన ఈరోడ్డు పనులను భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు శనివారం దగ్గరుండి మరీ ప్రారంభించారు దీంతో రేవల్ల పాలెం గ్రామస్తుల దశాబ్ద కాలపు నిరీక్షణకు తెరపడి నట్లయింది.?రేవల్లపాలెం గ్రామంలో రోడ్డు విస్తరణకు సంబంధించి మొత్తం 32 మంది లబ్ధిదారులకు జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ విభాగం టీడీఆర్ లు అంద జేయాల్సి ఉంది అయితే జీవీఎంసీ టౌన్ ప్లానింగ్,సర్వే విభాగాల అలసత్వం కారణంగా ఆరు టీడీఆర్‌లు సుదీర్ఘకాలం పాటు పెండింగ్ లో ఉండిపోయాయి. ఆరు నెలల క్రితం వీటిలో మూడింటిని పరిష్కరించి నప్పటికీ మిగిలిన ముగ్గురు లబ్ధిదారులు నాగోతి ఎల్లా రావు,నాగోతి వెంకటరావు దేవర తాతబాబులకు టీడీఆర్‌లు అందలేదు దీంతో రోడ్డు పనులు పూర్తి గా నిలిచిపోయాయి.?రోడ్డు పనులు అర్ధాంతరంగా ఆగి పోవడంతో రేవల్లపాలెం మీదుగా ప్రయాణించే వాహనదారులు,స్థానిక ప్రజలు గత కొన్నేళ్లుగా తీవ్ర నరకం అనుభవించారు అధ్వాన్నంగా మారిన రహ దారితో స్థానికుల కష్టాలు వర్ణనాతీతంగా మారాయి. తీవ్రమైన సమస్యపై భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు ప్రత్యేక శ్రద్ధ తీసు కున్నారు పెండింగ్‌లో ఉన్న మిగిలిన మూడు టీడీఆర్ సమస్యలను నెల రోజుల్లోగా పరిష్కరిస్తానని లబ్ధిదారు లకు హామీ ఇచ్చారు ఎమ్మెల్యే చొరవతో శనివారం రేవల్లపాలెం గ్రామంలో 80 అడుగుల మాస్టర్ ప్లాన్ రోడ్డు పనులు పునఃప్రారంభ మయ్యాయి ?గ్రామస్తుల ఆనందోత్సాహాలు ?రోడ్డు పనులు ప్రారంభం కావడం తో స్థానిక ప్రజల్లో ఆనందం వెల్లివిరిసింది.ఈకార్యక్రమంలో రేవల్లపాలెం గ్రామానికి చెందిన నాగోతి వెంకట్రావు పోతిన శ్రీను,వాంద్రాసి వెంకటి,పిల్లా అప్పలరాజు, వాంద్రాసి శ్రీను పాల్గొన్నారు ఆరో వార్డు అధ్యక్షులు గరే.గురునాథ్(కెవిఆర్),నోడగల జానకిరామ్,వాంద్రాసి అప్పలనాయుడు,రెడ్డి సత్య నారాయణ,నమ్మి రమణ, నాగోతి వెంకట సత్య నారాయణ కానూరీ అచ్యుతరావు,నోడగల అప్పారావు,బోయి శ్రీనివాస్ రమాదేవి,సిహెచ్ సన్యాసి రావు తదితరులు పాల్గొన్నారు.

## భూ ఆక్రమణలను అడ్డుకోండి



**శ్రీకాకుళం, పతాకం న్యూస్:** 'ఆరు దశాబ్దాలుగా శ్మశానవాటికగా వినియోగిస్తున్న భూమిని ఓ స్థానికేతరుడు తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి ఆక్రమించేందుకు యత్నిస్తున్నాడు. అడ్డుకోబోయిన స్థానిక యువకులపై కేసులు పెట్టి వేధిస్తున్నాడు. మాకు న్యాయం చేయాలి' అంటూ పొందూరు మండలం జోగన్నపేటకు చెందిన మహిళలు రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యుడు రావూరి సీతారామ్‌ను వేడుకున్నారు. సమస్య పెరిగి మరో లక్ష్మీపేట కాకుండా చూడాలని అభ్యర్థించారు. విశాఖపట్నంలో నివాసం ఉంటున్న ఎన్.రవీంద్రబాబు.. జోగన్నపేటలో తమ పూర్వీకుల భూమి సుమారు 6 ఎకరాలను తాను స్వాధీనం చేసుకునేందుకు గ్రామస్థులు కొంతమంది అడ్డుచెబుతున్నారని ఇటీవల ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై ఐదేళ్లుగా వివాదం కొనసాగుతోందని పేర్కొన్నారు. ఈ మేరకు ఎస్సీ కమిషన్ సభ్యుడు సీతారామ్ జోగన్నపేటలో విచారణ చేశారు. వివాదాస్పద భూములను పరిశీలించారు. ఆ ఆరు ఎకరాలు తమ పూర్వీకులకు చెందిన భూమి అని ఫిర్యాదుదారుడు రవీంద్రబాబు ధ్రువపత్రాలను ఎస్సీ కమిషన్ సభ్యుడు, అధికారులకు చూపించారు. కాగా.. అవి తప్పుడు ధ్రువపత్రాలు అని, శ్మశానవాటిక భూములు ఎలా స్వాధీనం చేసుకుంటారని గ్రామస్థులు, మహిళలు ఫిర్యాదుదారుడిని నిలదీశారు. తప్పుడు ఫిర్యాదుతో తమ పిల్లలను ఇబ్బందులు పెడుతున్నాడని ఎస్సీ కమిషన్ సభ్యుడి ముందు వాపోయారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కాగా ఆ భూములపై కోర్టు శాశ్వత ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చిందని, న్యాయపరమైన చిక్కులు పరిష్కరించి, ఇరువర్గాలతో చర్చించి న్యాయం చేస్తామని ఎస్సీ కమిషన్ సభ్యుడు సీతారామ్ హామీ ఇచ్చారు. కాగా తమకు న్యాయం జరిగే వరకు వెనుదిరిగేది లేదని అధికారుల వాహనాలను గ్రామస్థులు అడ్డుకున్నారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ఎస్ఐ సత్యనారాయణ గ్రామస్థులతో మాట్లాడి శాంతింపజేశారు. తహసీల్దార్ కార్యాలయంలో చర్చిద్దామని సభ్యుడు సీతారామ్ చెప్పగా.. కొద్దిసేపటి తర్వాత గ్రామస్థులు అక్కడకు చేరుకున్నారు. కానీ అక్కడ సభ్యులు లేకపోవడంతో గ్రామస్థులు మళ్లీ నిరసన వ్యక్తం చేశారు. టీడీపీ మండల అధ్యక్షుడు నచ్చజెప్పడంతో గ్రామస్థులు వెనుదిరిగారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఆర్.వెంకటేష్, పీఆర్ డీఈ చంద్రశేఖర్, ఏఈ దయాసాగర్, ఎంపీడీవో వాసుదేవరావు, ఈవో పి.జగదీష్ పాల్గొన్నారు.

## ధరల స్థిరీకరణకు కూటమి ప్రభుత్వం చొరవ



**అమరావతి, పతాకం న్యూస్:** ప్రజలకు నిత్యావసర వస్తువులు అందుబాటు ధరల్లో లభించేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. బహిరంగ మార్కెట్‌లో ధరల మార్పులను నిత్యం సమీక్షిస్తూ, అవసరమైన చర్యలు తీసుకునేలా అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. ధరల స్థిరీకరణపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రుల కమిటీ 8వ సమావేశం సచివాలయంలో జరిగింది. ఈ సమావేశంలో మంత్రుల కమిటీ సభ్యులు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ , వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మనోహర్ మాట్లాడుతూ, పప్పులు, బియ్యం, వంట నూనెలు, టమోటా, ఉల్లిపాయల వంటి నిత్యావసర వస్తువుల డిమాండ్, రిటైల్ హోల్‌సేల్ మార్కెట్ ధరల పరిస్థితిపై అధికారులతో సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న యుద్ధ వాతావరణ ప్రభావంతో కొంతమేర ధరలు పెరిగినా, వాటిని నియంత్రించేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉందన్నారు. ముఖ్యంగా దేశవ్యాప్తంగా వంటనూనెల ధరలు పెరిగిన నేపథ్యంలో రాష్ట్రంలో ప్రజలకు అందుబాటు ధరల్లో లభించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రాబోయే ఖరీఫ్ సీజన్ దృష్ట్యా వ్యవసాయ , పౌర సరఫరాల శాఖలు సమన్వయంతో ముందస్తు ప్రణాళికలు రూపొందిస్తున్నాయని మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, మనోహర్ తెలిపారు. రైతులు ప్రాధాన్యత కలిగిన వరి వంగడాలను సాగు చేసేలా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. డిమాండ్ తక్కువ ఉన్న వరి రకాల సాగు వల్ల ధాన్యం కొనుగోళ్ల సమయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా 1010, పీఆర్-126 వంటి రకాలలో అధిక శాతం నూక వస్తుండటంతో వినియోగానికి అనుకూలంగా లేకపోవడం వల్ల రైతులు నష్టపోతున్నారని వివరించారు.

## వైద్య విజ్ఞానం పెంపోదించుకోవాలి




**నరసన్నపేట, పతాకం న్యూస్:** మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వైద్యవిజ్ఞానం పెంపోదించుకోవాలని నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి సూచించారు. అత్యవసర సమయాల్లో ప్రథమ చికిత్సను అందజేసి ఎన్నో ప్రాణాలను కాపాడిని పారామెడికల్ సిబ్బందికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. నరసన్నపేటలో కమ్యూనిటీ పారామెడికల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైద్య విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సుదూర ప్రాంతాల్లో అత్యవసర సమయాల్లో సేవలను అందించి ప్రజలకు సేవలు అందిస్తున్న పారామెడికల్ సిబ్బంది సేవలను ప్రశంచారు. డీఎంహెచ్‌వో అనిత మాట్లాడుతూ పారామెడికల్ కమ్యూనిటీ అందించే సేవలతో ఎంతో మంది ప్రాణాలు నిలబడ్డాయన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో తాడేల శ్రీకాంత్, పొన్నాడ గణేష్, బలగ మురళీ, సీఐ మరడాన శ్రీనివాసరావు, సంఘ జిల్లా అధ్యక్షుడు తర్ల భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి తిమ్మల విజయ్‌కుమార్, పంగ రమేష్, కె.రాము, కాళ్ల సింహాచలం, ప్రసాద్, కూర్మారావు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలను పరిష్కరించండి



**నరసన్నపేట, పతాకం న్యూస్:** పాతపట్నంలో విద్యుత్ లోవోల్టేజీ సమస్యను శాశ్వత ప్రాతిపదికన పరిష్కరించాలని స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ట్రాన్స్‌కో అధికారులను ఆదేశించారు. పాతపట్నంలోని క్యాంపు కార్యా లయంలో టీడీపీ శ్రేణులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్‌బాబు రాజకీయాల్లో మహి ళలకు 33శాతం రిజర్వేషన్ ప్రకటించడంపై గోవిందరావు హర్షం వ్యక్తం చేశారు. పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు మొదలుకొని నేటి వరకు మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడంలో పార్టీ ముందుంటుందన్నారు. అనంతరం నిర్వ హించిన ప్రజాదర్బార్‌లో 38 వినతులు అందాయని తెలిపారు.పాతపట్నంలో విద్యుత్ లోవోల్టేజ్ సమస్యను పరిష్కరించాలని పలువురు వినతిపత్రాలు అందజేశారు. నీలమణి కాలనీ నుంచి అచ్చుతాపురం, అంతరాబ వరకు పలు వీధుల్లో విద్యుత్ లోవోల్టేజ్‌తో సమస్యలు ఎదుర్కొంటున్నామని పలువురు వివరించారు.

## నేటి నుంచి ధవళేశ్వరం కాలువలకు నీటి విడుదల: కందుల

**తూర్పు గోదావరి జిల్లా, పతాకం న్యూస్:** నీటిపారుదల సలహా మండలి సమావేశంలో ఖరీఫ్ సీజన్‌కు సాగునీటి సరఫరాపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మంత్రి కందుల దుర్గేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బలరామకృష్ణ, ఎమ్మెల్సీ సోము వీర్రాజు తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో ఖరీఫ్ సీజన్‌కు సాగునీరు అందించేందుకు కాలువలు తెరిచే తేదీలు, నీటి పంపిణీ ప్రణాళికపై విస్తృతంగా చర్చించారు. మే 31వ తేదీ నుంచి ధవళేశ్వరం బ్యారేజీ నుంచి కాలువలకు నీటిని విడుదల చేయాలని నిర్ణయించినట్లు మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ప్రస్తుతం కాలువల మరమ్మతు పనులు కొనసాగుతున్నందున, పరిస్థితిని బట్టి దశలవారీగా వివిధ కాలువలకు నీటిని విడుదల చేస్తామని చెప్పారు. రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ధవళేశ్వరం బ్యారేజీ గేట్ల మరమ్మతుల కోసం రూ.148 కోట్లు విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి కృతజ్ఞతలు తెలుపుతూ సమావేశంలో తీర్మానం చేసినట్లు మంత్రి వెల్లడించారు. అలాగే గోదావరి నది కాలుష్య నివారణ కోసం రూ.100 కోట్లు మంజూరు చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కి ధన్యవాదాలు తెలుపుతూ మరో తీర్మానం ఆమోదించినట్లు చెప్పారు. రాబోయే ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులు ముందస్తుగా నాట్లు వేసుకునేందుకు సిద్ధం కావాలని మంత్రి కందుల దుర్గేష్ సూచించారు.

# టీవీ చానళ్లకు ఎదురుదెబ్బ...

## గంటకు 12 నిమిషాల యాడ్స్ మాత్రమే!



**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** టెలివిజన్ ఛానళ్లలో ప్రకటనల సమయంపై టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) విధించిన పరిమితిని ఢిల్లీ హైకోర్టు సమర్థించింది. గంటకు 12 నిమిషాలకు మించి ప్రకటనలు ప్రసారం చేయరాదన్న నిబంధన రాజ్యాంగబద్ధంగానే ఉందని స్పష్టం చేసింది. ఈ నిబంధనను సవాల్ చేస్తూ పలు ఎంటర్‌టైన్‌మెంట్, న్యూస్, ప్రాంతీయ ఛానళ్లు దాఖలు చేసిన పిటిషన్లను కొట్టివేస్తూ శుక్రవారం కీలక తీర్పు వెలువరించింది. జస్టిస్ అనిల్ క్షేత్రపాల్, జస్టిస్ అమిత్ మహాజన్‌లతో కూడిన ధర్మాసనం ఈ వ్యాజ్యాలపై విచారణ జరిపింది. గంట వ్యవధిలో 10 నిమిషాల వాణిజ్య ప్రకటనలు, 2 నిమిషాల స్వీయ ప్రచార ప్రకటనలకు మాత్రమే అనుమతిస్తూ ట్రాయ్ జారీ చేసిన నిబంధనలు తమ వ్యాపార, వాక్ స్వాతంత్ర్య హక్కులను ఉల్లంఘిస్తున్నాయని బ్రాడ్‌కాస్టర్లు వాదించారు. అయితే, ఈ వాదనలను కోర్టు తోసిపుచ్చింది. ప్రసార తరంగాలు (ఎయిర్‌వేవ్స్), స్పెక్ట్రమ్ పరిమితమైన ప్రజా ఆస్తి అని, వాటిని అపరిమిత వాణిజ్య ప్రయోజనాల కోసం వాడుకునే హక్కు బ్రాడ్‌కాస్టర్లకు లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. అధిక ప్రకటనల నుంచి వీక్షకులను రక్షించడం, ప్రసారాల నాణ్యతను కాపాడటం ట్రాయ్ బాధ్యత అని పేర్కొంది. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల మాదిరిగా టీవీలో ప్రకటనలను స్కిప్ చేసే అవకాశం లేనందున, వీక్షకుల హక్కులను పరిగణనలోకి తీసుకోవాలని అభిప్రాయపడింది. 1లాభదాయకత అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు కాదని, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా వ్యాపారంపై సహేతుకమైన పరిమితులు విధించవచ్చని కోర్టు వ్యాఖ్యానించింది. మొత్తం 17 పిటిషన్లను కొట్టివేస్తూ, ట్రాయ్ నిబంధనలు సమతుల్యంగా ఉన్నాయని తీర్పు చెప్పింది.

# డీఎస్సీని పార దర్శకంగా నిర్వహించాం: మంత్రి శ్రీనివాస్



**విజయనగరం, పతాకం న్యూస్:** 'మెగా డీఎస్సీని కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని నిర్వహించింది. ప్రభుత్వానికి మంచిపేరు రావడంతో వైసీపీ నాయకులు తట్టుకోలేకపోతున్నారు. అందుకే కూటమి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు.' అని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. ఆయన తన క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీని నిర్వహించి ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశామన్నారు. దీనిపై నిరుద్యోగులు ఎంతో సంతోషించారని అన్నారు. 'గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన గ్రూప్-1 పరీక్ష అనంతరం జరిగిన అవకతవకలు గురించి రాష్ట్రంలో ఎవరిని అడిగినా చెబుతారు. ఈ పరీక్ష పేపర్లను ప్రైవేటు రిసార్టులో దిద్దారు. దీనివల్ల ఆ పరీక్షల్లో విజయం సాధించిన వారి పరిస్థితి గందరగోళంగా ఉంది. గత పాలకుల నిర్వాహకం వల్లే గ్రూప్-1 అధికారుల భవిష్యత్తు అయోమయంలో పడింది. ఇటువంటివన్నీ వారి హయాంలో చేసి, కూటమి హయాంలో పారదర్శకంగా జరిగిన డీఎస్సీపై బురదజల్లడం సబబు కాదు. జూన్ 1 నుంచి విశాఖ రైల్వేజోన్ కార్యకలాపాలు ప్రారంభమవుతాయి. రైల్వే జోన్ కల సాకారం చేసిన ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు. భోగాపురం ఎయిర్‌పోర్టు పనులు పూర్తికావచ్చాయి. జూలై తొలి వారంలో ప్రధాని మోదీ ఇవ్వనున్న తేదీ ప్రకారం ఎయిర్ పోర్టు ప్రారంభం కానుంది. దీనికి సంబంధించి కనెక్టవిటీ రోడ్లు పూర్తి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశాం. ఈ విమానాశ్రయం ప్రారంభమైతే, ఉత్తరాంధ్ర జిల్లాల్లో విస్తృతంగా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. ఎయిర్‌పోర్టుతో పాటు గుర్లలో ఏర్పాటు కానున్న స్టీల్ ప్లాంట్, ఇలా పలు ప్రాంతాల్లో ప్రాజెక్టుల కోసం చేపట్టిన భూ సమీకరణ విషయంలో రైతులకు శతశాతం న్యాయం జరిగే విధంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. త్వరలో వితంతు పెన్షన్‌లు ఇచ్చే ఆలోచన ఉంది. రాష్ట్రంలో ఎంఎస్‌ఎంఈ పార్కులు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఎంతగానో ఉపయోగపడతాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పలు జిల్లాల్లో ఎంఎస్‌ఎంఈ పార్కులను పర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ నెల 27, 28 తేదీల్లో పర్చువల్ విధానంలో నిర్వహించిన హైబ్రిడ్ మహానాడు విజయవంతం అయింది. కార్యకర్తల సంక్షేమం, అభివృద్ధి కోసం టీడీపీ కృషి చేస్తుంది. 2029 ఎన్నికల్లో చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించనున్నట్టు నారా లోకేష్ ప్రకటించడం హర్షణీయం. జిల్లాలో మహానాడు విజయవంతానికి కృషి చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు'. అని అన్నారు.

# పోలీస్ సిబ్బందికి సమ్మర్ కిట్లు పంపిణీ

**పాడేరు, పతాకం న్యూస్:** వేసవి వేడిమి నుంచి రక్షణకు జిల్లాలోని పోలీసు సిబ్బందికి సమ్మర్ కిట్లను ఎస్పీ అమిత్ బర్దార్ పంపిణీ చేశారు. ఈ కిట్టులో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, వాటర్ బాటిళ్లు, హాట్, కూలింగ్ గ్లాసులు, హ్యాండ్ గ్లవ్స్‌ను అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ అమిత్ బర్దార్ మాట్లాడుతూ అధిక ఉష్ణోగ్రతల్లో విధులు నిర్వహించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఎక్కువసేపు ఎండలో నిలబడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఆరోగ్య సమస్యలు వచ్చిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని, ఎక్కువగా నీటిని సేవించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ బి.అప్పలనాయుడు, డీసీఆర్‌బీ సీఐ జి.సంజీవరావు, పాడేరు స్టేషన్ సీఐ డి.దీనబందు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# శరవేగంగా గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల మ్యూజియం పనులు



**చింతపల్లి, పతాకం న్యూస్:** ఆంధ్ర కశ్మీర్ లంబసింగి(తాజంగి)లో గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, స్వాతంత్ర్య పోరాట పటిమను ప్రతిబింబించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుతాలు ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల మ్యూజియం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇప్పటికే 75 శాతం నిర్మాణ పనులు పూర్తయ్యాయి. ఈ ఏడాది నవంబరు నాటికి పనులు పూర్తి చేసి ప్రధాని నరేంద్రమోదీతో ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నది. ఈ ఏడాది పర్యాటక సీజన్‌నాటికి సందర్శకులకు మ్యూజియం అందుబాటులోకి రానున్నది. దేశ వ్యాప్తంగా స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటిష్ పాలకులను గడగడ వణికించిన ఆదివాసీ పోరాటయోధుల చరిత్ర భావితరాలకు తెలియజేసేందుకు కేంద్ర ప్రభుత్వం 2021లో రాష్ట్రానికి 'గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల మ్యూజియం' మంజూరు చేసిన విషయం తెలిసిందే. మ్యూజియం నిర్మాణానికి రూ.45 కోట్లు కేటాయించగా, కేంద్ర ప్రభుత్వం వాటా రూ.25 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం రూ.20 కోట్లుగా ఒప్పందం కుదిరింది. లంబసింగికి ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న తాజంగి డెయిరీ ఫారం భూములు 22 ఎకరాలను ప్రభుత్వం కేటాయించింది. తొలివిడతగా పది ఎకరాల్లో నిర్మాణాలు జరుగుతున్నాయి. రానున్న రోజుల్లో ఇతర భూముల్లో రిసార్ట్స్ నిర్మించనున్నారు. మ్యూజియం నిర్మాణాలకు గత వైసీపీ ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడం, కేంద్రం మంజూరు చేసిన నిధులు సైతం ఇతర అవసరాలకు వినియోగించడం వల్ల నిర్మాణాలు తీవ్ర జాప్యం జరిగాయి. 2024లో కూటమి ప్రభుత్వం వచ్చాక మ్యూజియం పనులకు కదలిక వచ్చింది. నిర్మాణాలకు అవసరమైన నిధులను మంజూరు చేయడంతో ఏడాదిన్నర కాలంలో పనులు ఊపందుకున్నాయి. ప్రస్తుతం మ్యూజియం నిర్మాణ పనులు తుదిదశకు చేరుకున్నాయి. ప్రధాన మ్యూజియాన్ని గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, స్వాతంత్ర్య పోరాట పటిమ ఉట్టిపడేలా రూపకల్పన చేస్తున్నారు. ప్రధాన మ్యూజియంలో నాలుగు బ్లాక్‌లు ఉన్నాయి. మ్యూజియం ప్రాంగణంలో ప్రవేశమార్గం, హాట్ ప్లాజా, రెస్టారెంట్ ఉంటుంది. ఈ సందర్శనకు ప్రవేశ రుసుము ఉండదు. మ్యూజియానికి వెళ్లేందుకు టికెట్ తీసుకోవాల్సి వుంటుంది. మ్యూజియం మొదటి బ్లాక్‌లో రిసెప్షన్, పరిపాలన కార్యాలయం, ప్రముఖుల(వీఐపీ)ల నిరీక్షణ హాల్ ఉంటుంది. బ్లాక్-2లో బ్రిటిష్ పాలకులు రాక ముందు గిరిజనుల స్థితిగతులు, పోడు వ్యవసాయం, జీవన విధానం ప్రదర్శిస్తారు. బ్లాక్-3లో బ్రిటిష్‌వారి రాక, పాలన ప్రారంభం, పన్ను వసూళ్లు, ఆంక్షలు, గిరిజనులపై బ్రిటిష్ పాలకుల అకృత్యాలు, హింస, ఆదివాసీల తిరుగుబాటు, పోరాట పటిమను ప్రదర్శిస్తారు. బ్లాక్-4లో స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఆదివాసీల స్థితిగతులు, జీవనశైలిలో వచ్చిన మార్పు, ఆదివాసీల ప్రత్యేక హక్కులు, చట్టాలు, విద్య, ఉద్యోగం, రాజకీయం, ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారం, ఉన్నత స్థాయికి చేరుకున్న ఆదివాసీల వివరాలను ప్రదర్శిస్తారు. ఈ ప్రదర్శనల ద్వారా నాటి ఆదివాసీ చరిత్ర, స్వాతంత్ర్య ఉద్యమం స్వయంగా వీక్షించిన అనుభూతి కలిగించే విధంగా తీర్చిదిద్దనున్నారు. గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల మ్యూజియం నిర్మాణాలు దాదాపు తుది దశకు చేరుకున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు స్వ యంగా పర్యవేక్షించడం వల్ల మ్యూజియం పనులు వేగవం తమయ్యాయి. మ్యూజియంలో ఫినిషింగ్ వర్కులు జరుగు తున్నాయి. నవంబరు నాటికి శతశాతం పనులు పూర్తి చేయాలని గిరిజన సంక్షేమశాఖ లక్ష్యంగా పెట్టుకుంది. మ్యూజియాన్ని దేశ ప్రధాని నరేంద్రమోదీతో ప్రారంభిం చాలని కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖ, ఏపీ ప్రభుత్వం భావిస్తున్నది. అన్నీ అనుకున్నట్టే జరిగితే ఈ పర్యాటక సీజన్ నాటికి సందర్శకులకు మ్యూజియం అందుబాటులోకి వస్తుంది. రానున్న రోజుల్లో లంబసింగిని ఏడాది పొడవునా పర్యాటకులు సందర్శించే అవకాశం ఉంటుంది.

# తగ్గుతున్న 'కౌలు' కార్డులు.. బ్యాంకు రుణాలు, సంక్షేమానికి దూరమవుతున్న కౌలు రైతులు



**శ్రీకాకుళం, పతాకం న్యూస్:** నిజమైన సాగుదారుడికి బ్యాంక్ రుణం అందాలన్నా, ప్రభుత్వ పథకాలు వర్తించాలన్నా పంటల సాగు కార్డు 'సిసిఆర్‌సి' కార్డు కీలకం. అలాంటి కార్డుల జారీలో ప్రభుత్వం ఏటికేడు వెనకడుగు వేస్తోంది. గతేడాది నిర్దేశిత లక్ష్యాలను అందుకోలేకపోయామనే నెపంతో ఈసారి ఏకంగా కార్డుల సంఖ్యను కుదించింది. కౌలు రైతులకు సిసిఆర్‌సి కార్డులు లేకపోతే ప్రభుత్వ రాయితీలు, బీమా, పెట్టుబడి సాయానికి దూరమవుతారు. కార్డులు ఇవ్వకుండా కౌలు రైతులను బ్యాంకుల చుట్టూ, ప్రైవేటు వడ్డీ వ్యాపారుల చుట్టూ తిరిగేలా ప్రభుత్వం చేస్తోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతేడాది పది లక్షల మందికి సిసిఆర్ సి కార్డులను జారీ చేయాలని లక్ష్యంగా నిర్ణయించగా, 5.99 లక్షల మందికి కార్డులను అందించారు. కార్డుల జారీకి లక్ష్యాలు తీసుకుంటున్నా, ఏ సంవత్సరమూ వాటిని చేరుకోలేని పరిస్థితి నెలకొంది. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2024లోనూ పది లక్షల మందికి కార్డులు ఇవ్వాలని లక్ష్యంగా నిర్ధేశించుకుని 8.31 లక్షల మందికే ఇచ్చారు. 2025లో కూడా పది లక్షల కార్డులు ఇవ్వాలని నిర్ధేశించుకున్నా 5.99 లక్షల మందికే ఇచ్చారు. ఈ ఏడాది మళ్లీ అదే పది లక్షల మందికి కార్డులు ఇవ్వాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. సిసిఆర్‌సి కార్డుల జారీకి గ్రామాల్లో సభలు నిర్వహించి, కొత్తగా కార్డులు ఇవ్వాల్సిన ప్రభుత్వం అటువంటి ప్రక్రియ చేపట్టడం లేదు. గ్రామాల్లో ఎక్కడా మచ్చుకైనా సభలు నిర్వహించడం లేదు. కార్డుల రెన్యువల్ అక్కడక్కడా జరుగుతున్నా కొత్త కార్డుల జారీ సాగడం లేదు. కొత్త కార్డులు ఇవ్వడానికి యజమానులు అంగీకారం తెలపకపోవడమే ప్రధాన కారణంగా కనిపిస్తోంది. కార్డుల కోసం సంతకాలు అడుగుతుంటే కొత్త వారికి కౌలుకు ఇచ్చుకుంటామంటూ యజమానులు బెదిరిస్తుండడంతో, కార్డుల మాట పక్కన పెట్టి గ్రామాల్లో పరస్పరం అంగీకరంతో ఒప్పందాలు కుదుర్చుకుంటున్న పరిస్థితి నెలకొంది. వాటినే ప్రభుత్వం కార్డుల జారీ చేసినట్టు లెక్కల్లో రాసుకుంటున్నట్లు తెలుస్తోంది. 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చిన సాగు హక్కుదారుల చట్టం-2019 చట్టం ఎందుకూ కొరగాకుండా పోయిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కౌలు రైతులకు గుర్తింపు కార్డుల జారీ ప్రక్రియను సులభతరం చేస్తామని చెప్పిన నాటి ప్రభుత్వం భూయజమానులపై దయాదాక్షిణ్యానికి వదిలేసింది. సంతకాలు చేసేందుకు ఎక్కడా భూయజమానులు ముందుకు రాకపోవడంతో, లక్ష్యం మేర కార్డులు అందించలేకపోయింది. 2024లో అధికారంలోకి వచ్చిన టిడిపి కూటమి ప్రభుత్వం సాగు హక్కుదారుల చట్టాన్ని సవరించి కౌలు రైతులకు అన్ని సౌకర్యాలు అందిస్తామని అసెంబ్లీ తొలి సమావేశాల్లో వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రకటించినా, సవరణల జోలికి పోకుండా పాత చట్టాన్నే యథావిధిగా కొనసాగిస్తోంది.

# శ్రీవాణి' టికెట్ల కేటాయింపులో మార్పులు



**తిరుమల, పతాకం న్యూస్:** శ్రీవాణి టికెట్ల కేటాయింపులో పలు మార్పులు చేస్తూ టిటిడి కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం రోజుకు 1500 టికెట్లను టిటిడి ఆన్ లైన్ ద్వారా అందుబాటులో ఉంచుతుంది. వీటిలో 500 దర్శన టికెట్లను మూడు నెలల ముందుగా అడ్వాన్స్ బుకింగ్ కింద అందుబాటులో ఉంచింది. అదే విధంగా మరో 200 శ్రీవాణి దర్శన టికెట్లను తిరుపతి విమానాశ్రయంలో కరెంట్ బుకింగ్ కింద జారీ చేశారు. రోజువారీ కరెంట్ బుకింగ్ కోటాలో అందుబాటులో ఉన్న 800 శ్రీవాణి దర్శన టికెట్లలో ఇప్పటికే రూ.10 వేలు విరాళం చెల్లించి దర్శన టికెట్ కోసం వేచి ఉన్న దాతలకు ప్రతిరోజూ 300 టికెట్లు ప్రత్యేకంగా కేటాయించాలని నిర్ణయించింది. ఈ సదుపాయం 2025 మే 1 నుండి విరాళం చెల్లించిన అర్హులైన దాతలకు వర్తించనుంది. ఈ టికెట్లు ప్రతిరోజూ ఉదయం తొమ్మిది గంటలకు విడుదలవుతాయి. మధ్యాహ్నం ఒంటి గంటలోపు బుక్ చేసుకున్న యాత్రికులకు అదే రోజు సాయంత్రం నాలుగు గంటలకు దర్శనం కల్పించబడుతుంది. కాగా ఈ విధానం జూన్ 10వ తేదీ నుండి అమలులోకి రానుంది. ఈ కోటాలో బుకింగ్ కాని టికెట్లను తిరిగి కరెంట్ బుకింగ్ కోటాలో కలపబడతాయి. ఈ విధానం 2027 మార్చి 31 వరకు అమల్లో ఉంటుందని పేర్కొంది.

# కల్తీ మద్యం తాగి 12 మంది మృతి



**ముంబై, పతాకం న్యూస్:** మహారాష్ట్ర పూణెలో తీవ్ర విషాదం నెలకొంది. కల్తీ మద్యం తాగి 12 మంది మృతి చెందారు. ముగ్గురు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటన పూణే జిల్లాలో జరిగింది. గత రెండు రోజులుగా పూణె, పింప్రి-చించ్వాడ్‌లలో కల్తీ మద్యం సేవించడం వల్ల 12 మంది మృతి చెందారు. పింప్రి-చించ్వాడ్‌లోని ఫుగెవాడి ప్రాంతంలో ఏడుగురు, హడప్సర్ చెందిన ఐదుగురు మృతి చెందారు. హడప్సర్‌లో మరణించిన వారిలో రాహుల్ శరద్ క్షీరసాగర్, విజయ్ భూకుర్‌లాల్ శర్మ, అరుణ్ దాదర్, అశోక్ రమేష్ చవాన్‌లుగా పోలీసులు గుర్తించారు. ఫుగేవాడిలో మరణించిన వారిలో రాజేష్ రాజ్‌పుత్, పాండురంగ్ ఫుగే, ఆనంద్ దేశాయ్, అక్బర్ పఠాన్, ఆనంద్ నికల్జే తదితరులు ఉన్నారు. ఈ ఘటనలో ఫుగేవాడిలోని ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు సోదరులు ఈ విషాదంలో మరణించారని అధికారులు తెలిపారు. అనారోగ్యానికి గురైన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్సనందిస్తున్నారు. వారి ఆరోగ్య పరిస్థితిని అధికారులు పర్యవేక్షిస్తున్నారు.కాగా, ఈ ఘటనపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ స్పందించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరపాలని పూణే, పింప్రి-చించ్వాడ్ పోలీస్ కమిషనర్లను ఆయన ఆదేశించారు.

## కార్గో ఎయిర్ పోర్టుకు భూములివ్వం



**శ్రీకాకుళం, పతాకం న్యూస్:** మందస కార్గో ఎయిర్ పోర్టు కోసం భూములిచ్చేది లేదంటూ పలు గ్రామాల ప్రజలు తేల్చిచెప్పారు. శ్రీకాకుళం జిల్లా మందస మండలం ఎం గంగువాడ, వజ్రపుకొత్తూరు మండలం వంకులూరు గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక పేరుతో ప్రభుత్వ అధికారులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ ఇక్కడి రైతులు మ్యుటేషన్స్, ఇతర భూ సమస్యలపై దరఖాస్తులు పెట్టినా పరిష్కారం కోసం ఎందుకు ప్రయత్నించడంలేదని అడిగారు. ఎయిర్ పోర్టు వస్తే పరిశ్రమలు, హోటళ్లు ఏర్పాటై ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు ఉంటాయని చెప్పారు. మీ అభిప్రాయాలతో పాటు మీ పిల్లల అభిప్రాయాలనూ తెలుసుకుంటామని తెలిపారు. దీనిపై కార్గో ఎయిర్ పోర్టు వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్షులు కొమర వాసుదేవరావు, కార్యదర్శి జోగి అప్పారావు, కొంతమంది రైతులు మాట్లాడుతూ తాము ఎయిర్ పోర్టు రాక ముందే సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నించామని, ఇప్పుడు దాని అవసరం లేదని చెప్పారు. తమ ప్రాంతంలో ఎయిర్ పోర్టు రాదని తేలిన తర్వాత భూ సమస్యల పరిష్కారం కోసం ఆలోచిస్తామని చెప్పారు. తాము తరతరాలుగా ఈ భూములపైనే ఆధారపడి బతుకుతున్నామని చెప్తూ పంట ఉత్పత్తుల నుంచి వస్తున్న ఆదాయాన్ని వివరించారు. అప్పటికే అక్కడికి వచ్చిన యువకులు తమకు ఎయిర్ పోర్టు అవసరం లేదని స్పష్టం చేశారు. అనంతరం ఎయిర్ పోర్టు ప్రతిపాదనను రద్దు చేసుకోవాలని, ఆ తర్వాతే సభలు, భూ సమస్యల పరిష్కారం, రీ సర్వే వంటి ప్రక్రియలు చేపట్టాలని కోరుతూ కలెక్టర్‌కు వినతపత్రం అందించారు.

## వడదెబ్బకు ఇద్దరు ఉపాధి కార్మికులు మృతి

**శ్రీకాకుళం, పతాకం న్యూస్:** వడదెబ్బకు వేర్వేరు ప్రాంతాల్లో ఉపాధి కార్మికులు మృతిచెందారు. కర్నూలు జిల్లా కల్లూరు మండలం ఎర్రకత్వ గ్రామంలో ఉపాధి పనులకు వెళ్లిన కార్మికుడు మాసపోగు హరిరాముడు (37) పని ప్రదేశంలోనే ఎండ వేడిమికి కుప్పకూలి పడిపోయారు. తోటివారు కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తీసుకువెళ్లగా అప్పటికే ఆయన మరణించినట్లు వైద్యులు తెలిపారు. హరిరాముడు భౌతిక కాయాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్ సందర్శించారు. మృతుని కుటుంబానికి రూ.25 లక్షలు నష్టపరిహారం అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శ్రీకాకుళం జిల్లా సోంపేట మండలంలోని భూషాభద్ర గ్రామానికి చెందిన పల్లి మహాలక్ష్మి (45) ఉపాధి పనులకు గ్రామస్తులతో కలిసి వెళ్లారు. పనిచేస్తుండగా ఎండ తీవ్రతకు ఒక్కసారిగా స్పృహ తప్పి పడిపోయారు. తోటి కార్మికులు సపర్యలు చేసినా అప్పటికే ఆమె మృతి చెందారు.

## హైడ్రాలో 16 మంది ట్రాన్స్‌జెండర్లకు ఉద్యోగాలు... 'ఈగిల్ టీమ్' పేరిట విధులు



**హైదరాబాద్, పతాకం న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఓ వినూత్న నిర్ణయం, సమాజంలో మార్పునకు నాంది పలుకుతోంది. హైడ్రాలో 16 మంది ట్రాన్స్‌జెండర్లకు ఉద్యోగాలు కల్పించి, వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపింది. ఈ చొరవ ద్వారా వారికి గౌరవప్రదమైన జీవనోపాధిని అందించి, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో భాగస్వాములను చేసింది. ఈ బృందంలో 11 మంది ట్రాన్స్ మహిళలు, ఐదుగురు ట్రాన్స్ పురుషులు ఉన్నారు. హైదరాబాద్, చుట్టుపక్కల ప్రాంతాల్లో చెరువులు, ప్రభుత్వ భూములపై అక్రమ కట్టడాలను తొలగించడంలో వీరు చురుగ్గా పాల్గొంటున్నారు. కబ్జాదారులు ఎంతటి పలుకుబడి ఉన్నవారైనా భయపడకుండా, నిర్భయంగా తమ విధులను నిర్వర్తిస్తున్నారు. వీరిని 'హైడ్రా ఈగిల్ టీమ్'గా పిలుస్తున్నారు. ఈ ఉద్యోగం తమకు కేవలం జీవనోపాధి మాత్రమే కాదని, జీవితానికి కొత్త గుర్తింపును, ఆత్మగౌరవాన్ని ఇచ్చిందని వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. హైడ్రా యూనిఫాం ధరించి విధులకు హాజరవడం తమకు ఎంతో గర్వకారణమని చెబుతున్నారు. ఇటీవల సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలంలోని ఐలాపూర్‌లో 862 ఎకరాల విలువైన ప్రభుత్వ భూమిని, మాదాపూర్‌లోని ఎదులకుంట చెరువును కబ్జాదారుల బారి నుంచి కాపాడటంలో ఈ బృందం కీలక పాత్ర పోషించింది. కబ్జాల తొలగింపు సమయంలో ప్రజలకు నచ్చజెప్పడం, మహిళలతో మాట్లాడి ఉద్రిక్తతలు తగ్గించడం, అధికారులు-ప్రజల మధ్య సమన్వయం చేయడంలో వీరు అద్భుతమైన నైపుణ్యం ప్రదర్శిస్తున్నారని హైడ్రా అధికారులు తెలిపారు. క్షేత్రస్థాయిలో అద్భుత ఫలితాలు సాధిస్తున్నారని ప్రశంసించారు. "గతంలో బతుకుదెరువు కోసం అడుక్కునేవాళ్లం. ఎక్కడికి వెళ్లినా హేళన చేసేవారు. పని అడిగితే ముఖం మీదే లేదనేవారు. కానీ, ఇప్పుడు యూనిఫాంలో విధులకు వెళుతుంటే అందరూ మర్యాదగా మాట్లాడుతున్నారు" అని తాన్షి రాయ్ ఆనందంగా చెప్పారు. "అవకాశం ఇస్తే ట్రాన్స్‌జెండర్లు ఏ రంగంలోనైనా రాణించగలరు. హైడ్రాలో మా విధులే దీనికి నిదర్శనం. ఇక్కడ అధికారులు, ఇతర సిబ్బంది మమ్మల్ని సమానంగా చూస్తారు" అని గాయత్రి తెలిపారు. ఈ ఉద్యోగం వల్ల వీరు ఇప్పుడు ఆర్థికంగా స్థిరపడి, తమ కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు. అన్నిటికంటే ముఖ్యంగా 'మేము కూడా సమాజానికి సేవ చేయగలం' అనే ఆత్మవిశ్వాసం వారిలో వెల్లివిరుస్తోంది.

## లూలూ కోసమే ఆర్టీసీ ప్రైవేటీకరణ: గౌతంరెడ్డి




**అమరావతి, పతాకం న్యూస్:** 'లూలూ' కోసమే ఆర్‌టిసి ప్రైవేటీకరణ కుట్ర చేస్తున్నారని వైసిపి కార్మిక విభాగం నేత గౌతంరెడ్డి విమర్శించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఆర్‌టిసి ప్రైవేటీకరణపై మూర్ఖంగా ముందుకెళ్లడం సరికాదని, కార్మిక సంఘాలతో కలిసి వైసిపి ఉద్యమిస్తుందని తెలిపారు. రూ.లక్ష కోట్ల విలువైన ఆర్‌టిసి భూములపై కన్నేసిన సిఎం చంద్రబాబు.. అందుకనుగుణంగానే ప్రైవేటీకరణ చేయాలని నిర్ణయించారని ఆరోపించారు. ఎలక్ట్రిక్ బస్సులపై కేంద్ర నిర్ణయం అనుకూలంగా మార్పు చేస్తున్నారని, బస్సుల నిర్వహణకు రూ.500 కోట్లు లేవనడం సిగ్గుచేటని తెలిపారు. ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేయడం ద్వారా 55 వేల మంది ఉద్యోగుల కుటుంబాలకు వైఎస్ జగన్ భరోసా కల్పిస్తే, ప్రైవేటీకరణతో చంద్రబాబు వారిని రోడ్డున పడేసే కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. మరోవైపు 16 రకాల సర్వీసుల్లో కేవలం ఐదు సర్వీసుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పించి, ఇప్పుడు దాన్ని కూడా లేకుండా చేయడానికి పూనుకుంటున్నారని తెలిపారు. ఆర్‌టిసికి ఎక్కువ ఆదాయం వచ్చే విజయవాడ - హైదరాబాద్, విజయవాడ-బెంగళూరు, విజయవాడ-చెన్నై వంటి రూట్లను ప్రైవేటుపరం చేసి, ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయాన్ని చంద్రబాబు తన వారికి మళ్లించారని ఆరోపించారు.

## రాయలచెరువులో తగ్గిన నీటిమట్టం



**రామచంద్రాపురం, పతాకం న్యూస్:** మూడేళ్లుగా సరైన వర్షాలు కురవని కారణంగా రాయలచెరువులో నీటిమట్టం పూర్తిగా తగ్గిపోయింది. దీంతో ఈ ఖరీఫ్ సీజన్‌కు సాగునీటి కష్టాలు తప్పేలా లేవు. రామచంద్రాపురం మండలంలోని అతిపెద్దదైన రాయలచెరువు 2021 తరువాత పూర్తిస్థాయిలో నిండలేదు. అంతంతమాత్రంగా వర్షాలు కురవడంతో చెరువులో నీటిని కొలిచే మూడు మిద్దెల్లో రెండు మాత్రమే మునిగాయి. మూడవ మిద్దె పూర్తిగా మునిగి మరో పదిఅడుగులు ఎత్తుకు చెరువులో నీరు చేరితే నిండినట్లు లెక్క. మరో మూడు నెలలు వర్షాలు కురవకపోతే చెరువు అడుగంటే పరిస్థితి. రాయలచెరువు నుంచి ప్రధాన కాలువ రెండు కిలోమీటర్ల దూరంలోనే గంగిరెడ్డిపల్లె వరకు ఉండగా ప్రస్తుతం పీవీపురం వరకు మాత్రమే నీరు వస్తోంది.

# యువతలోనూ అధికమవుతున్న పెద్ద పేగు క్యాన్సర్.. !

ప్రస్తుతం పెద్దలలో మాత్రమే కాదు, యువతలో కూడా పెద్దపేగు క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా ఈ వ్యాధి చాలా కాలం పాటు ఎలాంటి స్పష్టమైన లక్షణాలు లేకుండా నెమ్మదిగా అభివృద్ధి చెందడం ఆందోళన కలిగించే అంశంగా మారింది. చాలా సందర్భాల్లో దాదాపు పదేళ్ల వరకు కూడా ఎలాంటి హెచ్చరికలు కనిపించడం లేదు. మల విసర్జనలో మార్పులు, రక్తస్రావం, కడుపు నొప్పి వంటి లక్షణాలు కనిపించే సమయానికి వ్యాధి ముదిరిపోయి ఉండే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. అయితే రోజువారీ జీవితంలో కొన్ని సులభమైన అలవాట్లు పాటించడం ద్వారా పెద్దపేగు క్యాన్సర్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా సమయానికి స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం, ఆహారపు అలవాట్లలో మార్పులు తీసుకు రావడం, శారీరక చురుకుదనం పెంచు కోవడం ఎంతో ముఖ్యమని చెబుతున్నారు.




45 ఏళ్ల వయస్సు వచ్చిన తర్వాత క్రమం తప్పకుండా కొలొనోస్కోపీ పరీక్ష చేయించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఎందుకంటే పెద్దప్రేగు క్యాన్సర్ నిశ్శబ్దంగా అభివృద్ధి చెందుతుంది. లక్షణాలు బయటపడే సమయానికి అది ముందడుగు దశకు చేరి ఉండే ప్రమాదం ఉంటుంది. అందువల్ల ముందుగానే స్క్రీనింగ్ చేయించుకోవడం ద్వారా సమస్యను ప్రారంభ దశలోనే గుర్తించే అవకాశం ఉంటుంది. ఆహారంలో ఫైబర్ ఎక్కువగా ఉండే పదార్థాలు తీసుకోవడం కూడా చాలా అవసరం. రోజుకు కనీసం 30 గ్రాముల ఫైబర్ తీసుకుంటే పెద్దప్రేగు క్యాన్సర్ ప్రమాదం తగ్గే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. రోజువారీ ఫైబర్ వినియోగాన్ని కేవలం 10 గ్రాములు పెంచినా క్యాన్సర్ ప్రమాదం గణనీయంగా తగ్గుతుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. కూరగాయలు, పండ్లు, గింజలు, సంపూర్ణ ధాన్యాలు వంటి ఫైబర్ అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలని సూచిస్తున్నారు.

ప్రాసెస్డ్ మాంసాహారం, రెడ్ మీట్ వినియోగాన్ని తగ్గించడం కూడా ముఖ్యమని చెబుతున్నారు. ప్రాసెస్డ్ మాంసాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ క్యాన్సర్‌కు కారణమయ్యే పదార్థంగా గుర్తించగా, రెడ్ మీట్‌ను కూడా ప్రమాదకరంగా పరిగణిస్తోంది. అందువల్ల వీటి వినియోగాన్ని తగ్గించడం ద్వారా పెద్దప్రేగు క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు. రోజుకు కనీసం 30 నిమిషాల పాటు శారీరక వ్యాయామం లేదా నడక చేయడం కూడా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. వ్యాయామం వల్ల జీర్ణక్రియ మెరుగుపడి, వ్యర్థాలు పెద్దప్రేగులో ఎక్కువసేపు నిల్వ ఉండకుండా బయటకు వెళ్లిపోతాయి. దీని వల్ల హానికర పదార్థాలు పెద్దప్రేగు గోడలతో ఎక్కువసేపు సంబంధం కలిగి ఉండే ప్రమాదం తగ్గుతుంది.

అలాగే మద్యం వినియోగాన్ని పూర్తిగా మానేయడం లేదా గణనీయంగా తగ్గించడం అవసరం. మద్యం పెద్దప్రేగు క్యాన్సర్‌కు నేరుగా ప్రమాద కారకంగా పనిచేస్తుంది. క్యాన్సర్ ప్రమాదం విషయంలో మద్యం సేవనానికి సురక్షితమైన పరిమితి అంటూ ఏదీ లేదు. పెద్దప్రేగు క్యాన్సర్‌ను పూర్తిగా నివారించడం సాధ్యం కాకపోయినా, ఆరోగ్యకరమైన జీవనశైలి, సమతుల ఆహారం, క్రమం తప్పని వ్యాయామం, సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

# కేదారనాథ్‌లో వీఐపీ దర్శనాలకు చెక్.. ఇకపై ఎవరైనా రూ.1100 టికెట్ తీసుకుంటేనే ఎంట్రీ!



**ఉత్తరాఖండ్, పతాకం న్యూస్:** పవిత్ర కేదార్‌నాథ్ క్షేత్రంలో ఇకపై వీఐపీ దర్శనాలకు చెక్ పడనుంది. సాధారణ భక్తుల దర్శన విధానం పూర్తిగా మారనుంది. ప్రపంచ ప్రసిద్ధి చెందిన కేదార్‌నాథ్ ధామ్‌లో రోజురోజుకూ భక్తుల రద్దీ బాగా పెరుగుతోంది. దీనికి తోడు వీఐపీల తాకిడి కూడా ఎక్కువ అవుతోంది. దీనితో ఒక పద్ధతిలో దర్శన ఏర్పాట్లు లేకపోవడంతో సాధారణ భక్తులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. దీనిని సరిదిద్దడానికి బద్రీనాథ్- కేదార్‌నాథ్ ఆలయ కమిటీ (బీకేటీసీ) ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా ఒక కొత్త నిబంధనల పత్రాన్ని విడుదల చేసింది. ఈ కొత్త నిబంధనల ప్రకారం, ఇకపై భక్తులు ఆలయంలో సుగమ దర్శనం (సులువైన దర్శనం) చేసుకోవడానికి రూ.1100 ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ఇకపై కేదారీశ్వరుడి సన్నిధికి వచ్చేవారు మంత్రులైనా, సెక్యూరిటీ గార్డులైనా, సాధారణ భక్తులైనా లేదా ఎంతటి ప్రముఖులైనా సరే, ప్రతి ఒక్కరూ నిబంధనల ప్రకారం కచ్చితంగా ఎంట్రీ స్లిప్? తీసుకోవాల్సి ఉంటుంది. 'కేదార్‌నాథ్‌లో వాతావరణం చాలా దారుణంగా ఉంటుంది. అయినప్పటికీ నిరంతరం భక్తుల సంఖ్య పెరుగుతోంది. వారు ఈ ప్రతికూల వాతావరణంలో గంటల తరబడి క్యూలైన్లలో వేచి చూడాల్సిన పరిస్థితులు ఉన్నాయి. అందుకే ఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని ఈ కీలక నిర్ణయం తీసుకున్నాం' అని ఆలయ కమిటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సోహన్ సింగ్ రంగద్ తెలిపారు. యాత్ర నిర్వహణ మరింత క్రమబద్ధంగా, సురక్షితంగా, సమయపాలనతో కూడినదిగా మార్చడమే ఈ కొత్త విధానం ముఖ్య ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. కొత్త నిబంధనల ప్రకారం, నిర్ణీత ఫీజు చెల్లించిన భక్తులకు ఒక నిర్దిష్ట సమయం లోపలే సుగమ దర్శనం చేసుకునే సదుపాయం కల్పిస్తారు. దీని వల్ల గంటల తరబడి క్యూలైన్లలో నిలబడే ఇబ్బంది తప్పుతుంది. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, అనారోగ్యంతో ఉన్న యాత్రికులకు ఇది ఎంతో ఊరట కలిగిస్తుంది. అయితే ఈ కొత్త విధానం అక్కడ ఉన్న పండాలు (పూజారులు), అక్కడున్న ఆశ్రితులపై కూడా ప్రభావం చూపనుంది. ఇదే ఇప్పుడు పెద్ద చర్చనీయాంశంగా మారింది. ఏళ్ల తరబడి వస్తున్న సంప్రదాయ పద్ధతులకు భిన్నంగా, ఇకపై పూజారుల ద్వారా వచ్చే భక్తులు (ఆశ్రితులు) కూడా కొత్త నిబంధనల ప్రకారం, కచ్చితంగా ఎంట్రీ స్లిప్ తీసుకోవాలని రూల్ పెట్టారు.

# నూనెగింజల పంట వలిసెలకు పునరుజ్జీవం

## ఆర్ఏఆర్ఎస్ శాస్త్రవేత్తల ఏడేళ్ల ప్రయోగాలు విజయవంతం



**చింతపల్లి, పతాకం న్యూస్:** మన్యం ప్రకృతి అందాలకు వన్నెతెచ్చిన నూనెగింజల పంట వలిసెలకు పునరుజ్జీవం రానుంది. స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు ఏడేళ్లగా వలిసెల పంటలపై వివిధ దశల్లో నిర్వహించిన ప్రయోగాలు విజయవంతమయ్యాయి. శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన సీటీపీ(చింతపల్లి)-1 రకం వలిసెల వంగడం విడుదలకు సిద్ధం చేశారు. 40 ఏళ్ల చరిత్రలో పరిశోధన స్థానం వలిసెల పంటలో తొలి వంగడాన్ని అందుబాటులోకి తీసుకురానున్నది. ఈ మేలిజాతి వంగడాలను రైతుల పంట పొలాల్లో అధ్యయనం చేసేందుకు ఈ ఏడాది ముందస్తు రబీలో అభ్యుదయ రైతులకు చిరు సంచుల్లో పంపిణీ చేయనున్నారు. దక్షిణ భారతదేశంలో అల్లూరి సీతారామరాజు జిల్లాలో మాత్రమే వలిసెల పంట పండుతోంది. ఈ ప్రాంత వాతావరణం సహకరించడంతో సుమారు యాభైఏళ్లగా ఆదివాసీలు సంప్రదాయేతర పంటగా సాగు చేస్తున్నారు. వలిసెల నూనెకు మార్కెట్‌లో మంచి డిమాండ్ వుంది. ఈ నూనెను కాస్మోటిక్స్, ఔషధాలు, వంటకాలలోనూ ఉపయోగిస్తారు. దీంతో ఆదివాసీలు పండించే వలిసెలకు మార్కెట్‌లో మంచి ధర లభిస్తుంది. గిరిజన ప్రాంతంలో 12 ఏళ్ల క్రితం వరకు పాడేరు రెవెన్యూ డివిజన్ పరిధిలో 8,500 హెక్టార్లలో వలిసెల పంటను గిరిజన రైతులు సాగు చేసేవారు. కాలక్రమంగా ఆకాశపందిరి కలుపు, దిగుబడులు తగ్గడం వల్ల సాగు విస్తీర్ణం పడిపోయింది. గిరిజన ప్రాంతంలో ప్రస్తుతం సాధారణ సాగు విస్తీర్ణం 3,037 హెక్టార్లు కాగా, గత ఏడాది కేవలం 725 హెక్టార్లలో మాత్రమే సాగు చేశారు. కేవలం నాణ్యమైన విత్తనం అందుబాటులో లేక, దిగుబడులు పతనం కావడం వల్ల ఆదివాసీ రైతులు ఈ పంటకు దూరమవుతున్నారు.

ఆదివాసీ రైతులకు మేలిజాతి వలిసెల వంగడాలను అందించేందుకు 2018లో ప్రభుత్వం ఆలిండియా కో-ఆర్డినేటెడ్ రీసెర్చ్ ప్రాజెక్టు(ఏఐసీఆర్‌పీ) పథకాన్ని చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానానికి మంజూరు చేసింది. ఈ పథకంలో భాగంగా మధ్యప్రదేశ్ జబదల్‌పూర్ నుంచి మేలిజాతి వలిసెల వంగడాలను దిగుమతి చేసుకుని ఏడేళ్లగా విత్తనాల అభివృద్ధిపై వివిధ దశల్లో శాస్త్రవేత్తలు పరిశోధనలు చేపడుతున్నారు. ఐదు రకాల వంగడాలను క్రాసింగ్ చేసి వంగడాలను అభివృద్ధి చేశారు. ఐదు వంగడాలపై వివిధ దశల్లో పరిశోధనలు నిర్వహించారు. 2024లో సీపీఎల్(చింతపల్లి)-1, 2 రకాలు మేలిజాతి వంగడాలుగా ఎంపిక చేశారు. తుది పరిశోధన ఫలితాల ఆధారంగా సీటీపీ-1 రకం వంగడాన్ని ఎంపిక చేశారు. ఈ సీటీపీ-1 వంగడం హెక్టారుకు 3.5 నుంచి 4.5 క్వింటాళ్ల దిగుబడినిస్తుంది. తెగుళ్లు, ఆకాశపందిరి కలుపును తట్టుకుంటుంది. పంట కాలం 105-110 రోజులు.

ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన సీటీపీ-1 వంగడం రెండేళ్లలో అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. 2026-27, 2027-28 వార్షిక సంవత్సరాల్లో రైతుల పంట పొలాల్లో సీటీపీ-1 వలిసెల వంగడాలను సాగు చేయిస్తూ వివిధ దశల్లో అధ్యయనం చేస్తారు. ఇప్పటికే దేశంలోని పలు ప్రాంతాల్లో రైతులతో సీటీపీ-1 వంగడాలను శాస్త్రవేత్తలు సాగు చేయించి మంచి ఫలితాలు సాధించారు. గిరిజన ప్రాంతంలోనూ ఈ ఏడాది ముందస్తు రబీలో అభ్యుదయ రైతులతో నాట్లు వేయించనున్నారు. రెండేళ్లపాటు రైతుల ద్వారా విత్తనం అభివృద్ధి చేస్తారు. ఈ వంగడాన్ని ఆచార్య ఎన్‌జీరంగా విశ్వవిద్యాలయం అధికారులు 2028లో అధికారికంగా విడుదల చేయనున్నారు.




## రాజస్థాన్ రాయల్స్‌పై విజయంతో

# ఫైనల్లో గుజరాత్ టైటాన్స్



ఐపీఎల్-19వ సీజన్ ఫైనల్లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ప్రత్యర్థి ఎవరో తేలిపోయింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (53 బంతుల్లో 15 ఫోర్లు, 3 సిక్సర్లతో 104) అద్భుత శతకంతో ఆకట్టుకోగా.. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన క్వాలిఫయర్2 లో గుజరాత్ టైటాన్స్ 7 వికెట్లతో నెగ్గింది. దీంతో మూడోసారి ఫైనల్లోకి అడుగుపెట్టిన గుజరాత్ ఆదివారం అహ్మదాబాద్‌లో జరిగే ఆఖరిపోరులో ఆర్‌సీబీతో తలపడనుంది. గత బుధవారం జరిగిన క్వాలిఫయర్స్ 1లోనూ ఈ రెండు జట్లే తలపడిన విషయం తెలిసిందే. ముందుగా రాజస్థాన్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 214 పరుగులు చేసింది. వైభవ్ సూర్యవంశీ(47 బంతుల్లో 8 ఫోర్లు, 7 సిక్సర్లతో 96), జడేజా (35 బంతుల్లో 45 నాటౌట్), ఫెరీరా (11 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్సర్లతో 38 నాటౌట్) రాణించారు. హోల్డర్, రబాడలకు రెండేసి వికెట్లు దక్కాయి. ఛేదనలో గుజరాత్ 18.4 ఓవర్లలో 219/3 చేసి గెలిచింది. సాయి సుదర్శన్ (32 బంతుల్లో 8 ఫోర్లు, 1 సిక్స్‌తో 58) రాణించాడు. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా గిల్ నిలిచాడు. భారీ ఛేదనలో గుజరాత్ తొలి ఓవర్ నుంచే అదరగొట్టింది. ఓపెనర్లు గిల్-సాయి సుదర్శన్ ఎదురుదాడికి రాజస్థాన్ బౌలర్ల దగ్గర సమాధానం లేకపోయింది. వీరి ధాటికి తొలి ఓవర్‌లోనే 19 రన్స్, ఆనక పవర్‌ప్లేలో జట్టు 69 పరుగులతో నిలిచింది. 26 బంతుల్లో ఫిఫ్టీ పూర్తి చేసుకున్న సుదర్శన్ కాసేపటికే 13వ ఓవర్‌లో హిట్‌వికెట్‌గా వెనుదిరిగాడు. ఈ తరహాలో అవుటవడం సాయికిది వరుసగా రెండోసారి. దీంతో తొలి వికెట్‌కు 167 పరుగుల భారీ భాగస్వామ్యం ముగిసింది. తర్వాతి ఓవర్‌లోనే ఫోర్‌తో గిల్ 47 బంతుల్లో శతకం పూర్తి చేశాడు. ఆర్చర్ అతడిని ఎక్కువసేపు నిలువనీయలేదు. 15వ ఓవర్‌లో ఎల్బీగా వెనక్కిపంపాడు. అప్పటికి గుజరాత్‌కు 30 బంతుల్లో 33 రన్స్ అవసరమవడంతో ఇబ్బంది లేకపోయింది. సుందర్ (16) వేగంగా ఆడి 18వ ఓవర్‌లో వెనుదిరగాడు. అనంతరం తెవాటియా (17 నాటౌట్), బట్లర్ (9 నాటౌట్) విజయలాంఛనాన్ని పూర్తి చేశారు. టాస్ గెలిచిన రాజస్థాన్ మరో ఆలోచనలేకుండా బ్యాటింగ్ ఎంచుకుంది. కానీ ఎలిమినేటర్ మ్యాచ్ మాదిరి వేగం ఈసారి కనిపించలేదు. పిచ్ మరీ బ్యాటింగ్‌కు అనుకూలించేలా కనిపించలేదు. దీంతో వైభవ్‌ను ఆది నుంచే చెలరేగకుండా గుజరాత్ పేసర్లు కట్టడి చేయగలిగారు. అయితే మరో ఎండ్‌లో వికెట్లు పడుతున్నా వైభవ్ మాత్రం 18 ఓవర్లపాటు ఓపిగ్గా క్రీజులో పాతుకుపోయాడు. అతడికి జడేజా సహకరించగా, చివర్లో ఫెరీరా బాదుడుకు జట్టు కోలుకుంది. తొలి రెండు ఓవర్లలోనే ఓపెనర్ జైస్వాల్ (1)ను సిరాజ్.. జురెల్ (7)ను రబాడ అవుట్ చేయడంతో జట్టు 9/2 స్కోరుతో నిలిచింది. ఈ స్థితిలో బ్యాటింగ్ ఆర్డర్‌లో ముందుగా దిగిన జడేజాతో వైభవ్ జట్టును ఆదుకునే ప్రయత్నం చేశాడు. ప్రసిద్ధ్ ఓవర్‌లో జడ్డూ 6,4,4తో పవర్‌ప్లేలో ఆర్ఆర్ 70/2 స్కోరుతో పటిష్టంగా నిలిచింది. అయితే 8వ ఓవర్ ముగిశాక జడ్డూ మోచేతి గాయంతో రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. పరాగ్ వచ్చీ రాగానే జోరు చూపినా హోల్డర్ తన వరుస ఓవర్లలో పరాగ్ (11)తో పాటు షనక (3)ను అవుట్ చేశాడు. 13వ ఓవర్‌లో ఆర్చర్ (7) వెనుదిరగ్గా.. 31 బంతుల్లో వైభవ్ హాఫ్ సెంచరీని పూర్తి చేశాడు. ఆర్చర్ అవుటయ్యాక తిరిగి జడేజా క్రీజులోకి వచ్చాడు. చివరకు 16వ ఓవర్‌లో వైభవ్ 4,6,4తో 16 రన్స్ సాధించగా, తర్వాత సుందర్ ఓవర్‌లోనూ రెండు సిక్సర్లు బాది సెంచరీ వైపు సాగాడు. కానీ కేవలం 4 పరుగుల దూరంలో వైభవ్ వరుసగా రెండో శతకాన్ని మిస్సయ్యాడు. 18వ ఓవర్‌లో రబాడ ఈ వికెట్ తీశాడు. దీంతో జడ్డూతో కలిసి మొత్తంగా 127 పరుగుల భాగస్వామ్యం ముగిసింది.

# రూ1.10 కోట్ల పెట్టుబడికి రూ.34 కోట్లకు పైగా ఫలితం!



అత్యద్భుతమైన బ్యాటింగ్‌తో ఈ ఐపీఎల్ సీజన్లో అదరగొట్టిన వైభవ్ సూర్యవంశీ.. రాజస్థాన్ రాయల్స్‌కు భారీ విలువను చేకూర్చాడు. గతేడాది రూ.1.1 కోట్లు చెల్లించి వైభవ్‌ను సొంతం చేసుకున్న ఆర్ఆర్.. ఈ సీజన్‌లో అతడి ఆట ద్వారా రూ.34.97 కోట్లు పొందినట్టు విశ్లేషకులు అంచనా వేశారు. అంటే అతడికి చెల్లించిన మొత్తం పోనూ.. రూ.33.87 కోట్లు అన్నమాట. బాల్-బై-బాల్ డేటా ఆధారంగా ప్రత్యేక ప్లేయర్ ఇంపాక్ట్ మోడల్ ప్రకారం ఈ గణాంకాలను రూపొందించినట్టు తెలుస్తోంది.

వైభవ్ తన ఆటతీరుతో ప్రతి రూపాయికి రూ.31.79 విలువను ఆర్ఆర్ జట్టుకు అందించినట్లు ఈ గణాంకాల ద్వారా స్పష్టమవుతోంది. అత్యధిక లాభం అందించిన ఆటగాళ్ల జాబితాలో వైభవ్ మూడో స్థానంలో నిలిచాడు. అతని కంటే ముందున్న శుభ్‌మన్ గిల్(రూ.16.5 కోట్లు), రజత్ పాటిదార్(రూ.11 కోట్లు)కు ఆయా ఫ్రాంచైజీలు భారీ ధరలు వెచ్చించినప్పటికీ.. వైభవ్ మాత్రం తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలను అందించాడు. ఇక జీటీ కెప్టెన్ శుభ్‌మన్ రూ.35.14 కోట్లు తెచ్చిపెట్టగా, ఆర్సీబీ సారథి పాటిదార్ రూ.35.06 కోట్లు సాధించేలా చేశాడు. మరోవైపు.. రిషబ్ పంత్(రూ.27 కోట్లు), నికోలస్ పూరన్ (రూ.21 కోట్లు), యుజ్వేంద్ర చాహల్ (రూ.18 కోట్లు), జస్ప్రీత్ బుమ్రా (రూ.18 కోట్లు) ఈ సీజన్‌లో తమ ఫ్రాంచైజీలకు నష్టాలను మిగిల్చారు. ఇక.. 16 మ్యాచ్‌ల్లో 776 పరుగులు చేసిన సూర్యవంశీ.. అందులో 521 పరుగులను పవర్‌ప్లే ఓవర్లలోనే సాధించడం విశేషం. ప్రత్యర్థి బౌలర్లపై ఆరంభం నుంచే ఆధిపత్యం చెలాయించడం ఈ బుడ్డోడి ప్రత్యేకత. సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై 36 బంతుల్లో శతకం సాధించి ఐపీఎల్ చరిత్రలో మూడో వేగవంతమైన సెంచరీ నమోదు చేశాడు. అదే జట్టుపై ఎలిమినేటర్‌లో 29 బంతుల్లో 97 పరుగులతో చెలరేగి.. తమ జట్టు క్వాలిఫయర్‌కు అర్హత సాధించేలా చేశాడు. ఇక.. ఈ సీజన్‌లో వైభవ్ పుల్‌షాట్ ప్రత్యేకాకర్షణగా నిలిచిందని విశ్లేషకులు చెబుతున్నారు.




# జూన్ 4న 'పెద్ది' రాక... రామ్ చరణ్ బాక్సాఫీస్ లెక్కలపై ఆసక్తికర చర్చ



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కెరీర్‌లో ఎన్నో హిట్లు, కొన్ని ఫ్లాపులు ఉన్నాయి. 'ఆర్ఆర్ఆర్' వంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత ప్రపంచవ్యాప్త గుర్తింపు సాధించినప్పటికీ, ఆ తర్వాత వచ్చిన సోలో చిత్రం 'గేమ్ ఛేంజర్' బాక్సాఫీస్ వద్ద ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయింది. ఈ నేపథ్యంలో, ఇప్పుడు అందరి దృష్టి ఆయన తదుపరి చిత్రం 'పెద్ది'పైనే ఉంది. భారీ అంచనాల మధ్య రాబోతున్న ఈ సినిమా, చరణ్ గత చిత్రాల బాక్సాఫీస్ ఫలితాల నేపథ్యంలో ఆసక్తికరమైన చర్చకు దారితీస్తోంది. 'ఆర్ఆర్ఆర్'తో సుమారు రూ.1350 కోట్ల గ్రాస్ వసూలు చేసి కెరీర్‌లోనే అతిపెద్ద విజయాన్ని అందుకున్న చరణ్, 'గేమ్ ఛేంజర్'తో మాత్రం నిరాశపరిచారు. దాదాపు రూ.350-500 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఆ చిత్రం ప్రపంచవ్యాప్తంగా కేవలం రూ.203 కోట్లు మాత్రమే రాబట్టింది. అంతకుముందు 'ఆచార్య' (రూ.78 కోట్లు), 'వినయ విధేయ రామ' (రూ.94 కోట్లు) వంటి చిత్రాలు కూడా వాణిజ్యపరంగా విఫలమయ్యాయి. అయితే 'రంగస్థలం' (రూ.216 కోట్లు), 'ధృవ' (రూ.95 కోట్లు) వంటి బ్లాక్‌బస్టర్లు ఆయన ఖాతాలో ఉన్నాయి. ఈ మిశ్రమ ఫలితాల మధ్య 'పెద్ది' రాక చరణ్ కెరీర్‌కు ఎంతో కీలకంగా మారింది. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'పెద్ది' ఒక గ్రామీణ క్రీడా నేపథ్యం ఉన్న యాక్షన్ డ్రామా. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, శివ రాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్వేందు శర్మ కీలక పాత్రలు పోషిస్తున్నారు. సుమారు రూ.350 కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మించిన ఈ సినిమా, జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. ఇప్పటికే సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ముఖ్యంగా ఓవర్సీస్ మార్కెట్‌లో అడ్వాన్స్ బుకింగ్స్ జోరుగా సాగుతున్నాయి. ఉత్తర అమెరికాలో దాదాపు 19,000 టిక్కెట్లు అమ్ముడై, అడ్వాన్స్ సేల్స్ ద్వారా 533,000 డాలర్లకు పైగా వసూళ్లు సాధించింది. ఇది 'గేమ్ ఛేంజర్' ప్రీమియర్ల కోసం సాధించిన మొత్తం ప్రీ-సేల్స్‌లో 77 శాతం కావడం విశేషం. ఇటీవల తెలుగు చిత్ర పరిశ్రమలో నిర్మాతలు, ఎగ్జిబిటర్ల మధ్య తలెత్తిన రెవెన్యూ షేరింగ్ వివాదాలను పరిష్కరించడంలో మెగాస్టార్ చిరంజీవి కీలక పాత్ర పోషించారు. ఆయన చొరవతో కొత్త పర్సంటేజ్ ఆధారిత మోడల్‌కు అందరూ అంగీకరించడంతో 'పెద్ది'కి లైన్ క్లియర్ అయింది. ఈ చిత్రానికి ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అందించడం, క్రీడాకారుడి పాత్ర కోసం రామ్ చరణ్ మేకోవర్ సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతున్నాయి. 'గేమ్ ఛేంజర్' నిరాశ తర్వాత వస్తున్న ఈ చిత్రంతో రామ్ చరణ్ భారీ విజయాన్ని అందుకొని తన బాక్సాఫీస్ సత్తాను మరోసారి నిరూపించుకుంటారని అభిమానులు, ట్రేడ్ వర్గాలు ఆశిస్తున్నాయి.

# ఆగిపోయిన ప్రేమలు 2.. కారణం అదే..



ప్రస్తుతం ఇండస్ట్రీ మొత్తం ఎదురుచూస్తోన్న సీక్వెల్స్ లో ప్రేమలు 2 కూడా ఒకటి. మలయాళంలోనే కాకుండా తెలుగులోనూ భారీ విజయాన్ని అందుకున్న ఈ సినిమా హీరోయిన్ మమితా బైజు ను ఓవర్ నైట్ స్టార్ హీరోయిన్ గా మార్చేసింది. నస్లీన్ కె గఫూర్ హీరోగా గిరీష్ ఏడీ దర్శకత్వం వహించిన ప్రేమలు 2024 లో రిలీజ్ అయ్యి భారీ విజయాన్ని అందుకుంది. సచిన్- రీనూల క్యూట్ లవ్ స్టోరీని ప్రేక్షకులు అంత త్వరగా మర్చిపోలేరు. ఇక ఈ సినిమాకు సీక్వెల్ ఉండబోతోందని మేకర్స్ అధికారికంగా ప్రకటించడంతో ఫ్యాన్స్ అందరూ ఎంతో ఖుషీ అయ్యారు. ఎప్పుడెప్పుడు ఈ సీక్వెల్ వస్తుందా అని ఎదురుచూస్తున్నారు. అయితే ప్రేమలు 2 సీక్వెల్ కోసం ఎదురుచూస్తున్న ప్రేక్షకులకు ఒక చేదు వార్త అందింది. గత కొన్నిరోజులుగా ప్రేమలు 2 సీక్వెల్ ఆగిపోయిందని వార్తలు వస్తూనే ఉన్నాయి. అయితే అవి రూమర్స్ అని ఫ్యాన్స్ అనుకున్నారు. తాజాగా అవి రూమర్స్ కాదని ప్రేమలు 2 ఆగిపోయిందని హీరో నస్లీన్ కన్ఫర్మ్ చేశాడు. ఒక ఇంటర్వ్యూలో నస్లీన్ ప్రేమలు 2 ఆగిపోవడానికి కారణాలను కూడా వెల్లడించాడు. 'ప్రేమలు 2 సినిమా ఆగిపోవడానికి ముఖ్య కారణం అనుకున్న స్క్రిప్ట్ ఆశించిన స్థాయిలో కుదరకపోవడమే. మొదటి భాగం సృష్టించిన భారీ విజయం కారణంగా ప్రేక్షకులు ఈ సీక్వెల్ పై ఎన్నో అంచనాలు పెట్టుకున్నారు. దానికి తగ్గట్టుగా కథను సిద్ధం చేయడం పెద్ద సవాలుగా మారింది. కొన్ని సాంకేతిక కారణాల వల్ల మరియు కథలో స్పష్టత లేకపోవడం వల్ల ఎవరూ సంతృప్తిగా లేరు. అందుకే ఈ ప్రాజెక్ట్‌ను ఇక్కడితోనే ఆపేయాలని చిత్ర నిర్మాత దిలీష్ పోతన్, దర్శకుడు గిరీష్ ఏ.డీలతో సహా టీమ్ మొత్తం ఒక ఉమ్మడి నిర్ణయానికి వచ్చినట్లు' తెలిపాడు.

SJS ABROAD MEDICAL ACADEMY
FOR MBBS ABROAD
Extensive Support for Future Medical Students Start Your Medical Career Today
For Students Aiming To Study Medicine Abroad Enroll Now For Upcoming Intakes
PH: +91 9112311114
. Customized Career Programs
. Visa Application Expertise
. Placement in Top Universities
. Guidance on Scholarships
. Assistance with Accommodation
. Pre-Departure Briefing
Intakes Open Now
TERMS & CONDITIONS APPLY*



# జూలై 31న థియేటర్స్‌లో 'సిగ్మా'



లైకా ప్రొడక్షన్స్ అధినేత సుభాస్కరన్ నిర్మిస్తోన్న చిత్రం 'సిగ్మా' . తమిళనాడు సీఎం విజయ్ కుమారుడు జేసన్ సంజయ్ దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈ చిత్రంలో.. టాలీవుడ్ యంగ్ హీరో సందీప్ కిషన్ హీరోగా నటిస్తున్నారు. ఈ సినిమా అనౌన్స్‌మెంట్ నుంచి వార్తలలో హైలెట్ అవుతోన్న విషయం తెలిసిందే. అలాగే ఇప్పటి వరకు విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ కూడా సినిమాపై భారీగా అంచనాలను పెంచేసింది. మరీ ముఖ్యంగా టీజర్ ఇప్పటికే 20 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి, ఈ సినిమాపై ఉన్న క్రేజ్ ఏంటో తెలియజేసింది. తాజాగా ఈ మూవీ విడుదల తేదీని మేకర్స్ ప్రకటించారు.

ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం జూలై 31న ప్రేక్షకుల ముందుకు రాబోతోందని తెలుపుతూ మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా లైకా ప్రొడక్షన్స్ హెడ్ జి.కె.ఎం తమిళ్ కుమరన్ మాట్లాడుతూ.. జూలై 31న 'సిగ్మా'ను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాము. సినిమా చాలా బాగా వచ్చింది. ప్రేక్షకులకు ఇది ఒక కొత్త సినీ అనుభూతిని అందిస్తుందనే నమ్మకంతో ఉన్నాం. దర్శకుడిగా తొలి చిత్రానికే జేసన్ సంజయ్ మంచి స్పష్టత, అంకితభావం, నమ్మకంతో వర్క్ చేశారు. ఆయన విజన్‌ను సాకారం చేయడానికి నటీనటులు, సాంకేతిక నిపుణులు అందరూ ఎంతో కష్టపడ్డారు. ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు రావడానికి ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నామని అన్నారు.

దర్శకుడు జేసన్ సంజయ్ మాట్లాడుతూ.. 'సిగ్మా' నా జీవితంలో ఎంతో ప్రత్యేకమైన జర్నీగా నిలిచిపోతుంది. నా విజన్‌ను నమ్మి, ప్రతి దశలోనూ అండగా నిలిచిన లైకా ప్రొడక్షన్స్ అధినేత సుభాస్కరన్ అండ్ టీమ్‌కు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ఈ చిత్రానికి పనిచేసిన ప్రతి నటుడు, సాంకేతిక నిపుణుడు ఎంతో నిబద్ధతతో పనిచేశారు. వారందరికీ నా ధన్యవాదాలు. జూలై 31న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమాను అందరూ ఆదరిస్తారని ఆశిస్తున్నాను.. త్వరలోనే సినిమాకు సంబంధించి మరిన్ని అప్డేట్స్‌ని వదలబోతున్నామని తెలిపారు. సందీప్ కిషన్ సరసన ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ చిత్రంలో రాజు సుందరం, సంపత్ రాజ్, శివ్ పండిట్, అంబు దాసన్, యోగ్ జాపీ తదితరులు ఇతక కీలక పాత్రల్లో కనిపించనున్నారు. జిక్ సెన్సేషన్ ఎస్. థమన్ సంగీతం అందిస్తున్నారు.

Edited, Printed, Published & Owned by **LEKKALA SREENU** and Published from D.NO: 4-14/5-201, Revenue Ward NO. 57, Aganampudi, Near Toll Gate, Duvvada, Talarivanipalem,VISAKHAPATNAM, AP-530049 and Printed at **Guddapuvalasa Ramani**, D.No. 18-135/1/1, Opp. Apollo Hospital, Pedagadhili, VISAKHAPATNAM, A.P.-530040. E-mail: Pathakamnews.ap@gmail.com, **Mobile No: 7097975757, Reg No. APTEL/25/A2082**